ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 10 :: సంచిక 248 | విజయవాడ, మార్చి 13, 1970 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD 12436

ఉదయం ★★

భూమి అమ్మకమునకు

వరంగల్ జిల్లా, నర్సంపేటతాలూకా, గూడూరు సమితి, తీగలవేణి గ్రామము పాకాల చెరువు వాగుక్రింద ఇంజనుక్రింద ప్రస్తుతము సాగులో నున్నది. ఇంజను బిగించియున్నది. కొద్ది రోజులలో కరెంటు రాబోవు చున్నది. అన్ని కాలములలో నీటి సప్లై కలదు. 80వ నంబరు 34 ఎకరములు ఇంజనుక్రింద సాగులో నున్నది. 216 నంబరు, 66 ఎకరములు మెట్ట అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

వివరములకు : కిలారు వెంకటసుబ్బయ్య, మహబూబాదాదు, వరంగల్ జిల్లా.

'రాజ్యాంగం రద్దు చేయాలన్న కరియప్ప ప్రకటన అనుచితం'

రాజ్యసభలో కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ విమర్శ

లోకసభలో గందరగోళం: కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 12—

రాజ్యాంగాన్ని రద్దుచేయాలని జనరల్ కరియప్ప చెప్పినట్టు పత్రికలలో వచ్చిన ప్రకటన "అత్యంత బాధ్యతారహితమైనదని, అనుచితమైన"దని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు పేర్కొన్నారు.

రాజ్యసభలో కాల్ అటెన్షన్ నోటీసుపై జరిగిన చర్చకు శ్రీ చవాన్ జవాబుచెబుతూ, జనరల్ కరియప్ప తనను నిన్న కలుసుకొని తన ప్రకటనను సక్రమంగా పత్రికలు ప్రకటించలేదని తెలిపారని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కల్యాణ్ రాయ్, మరి 12 మంది కాల్అటెన్షన్ నోటీసును ప్రతిపాదించారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, రాష్ట్రపతి పరిపాలన తరువాత సైనిక పరిపాలన కొంతకాలం వుండాలని జనరల్ కరియప్ప కోరారని ఆ నోటీసులో పేర్కొన్నారు.

జనరల్ కరియప్ప అభిప్రాయాలతో సైనికాధికారులెవరైనా ఏకీభవిస్తున్నారా అనే విషయం ఎరిపీంచాలని శ్రీ కల్యాణ్ రాయ్ సూచించారు. శ్రీ చవాన్ ఆ సూచనను తోసిపుచ్చారు.

సైనికాధికారుల విధేయతను శంకించరాదని అన్నారు.

జనరల్ కరియప్ప చేసిన సూచనను పరిపాలనా పరమైన చేయాలనే సూచనను కూడా శ్రీ చవాన్ తోసిపుచ్చారు. రాజ్యాంగరీత్యా అట్టి హక్కు వున్నదని ఆయన అన్నారు.

జనరల్ కరియప్పకు కొత్త కొత్త అభిప్రాయాలు, విచిత్రమైన దృక్పథాలు వున్నాయని అన్నారు.

జనరల్ కరియప్ప ప్రత్యేకవర్గానికి చెందినవారని అన్నారు.

జనరల్ కరియప్ప తనను కలుసుకొని ప్రజాస్వామ్య సంప్రదాయాలలో తనకు విశ్వాసం వున్నదని చెప్పారని శ్రీ చవాన్ వివరించారు. అయితే జనరల్ కరియప్ప తరువాత విచిత్రమైన అభిప్రాయాలను వెలిబుచ్చారని అన్నారు.

లోకసభలో కాల్ అటెన్షన్ నోటీసు

న్యూఢిల్లీ, మార్చి 12— రాజ్యాంగాన్ని రద్దుచేసి, కొంతకాలంపాటు సైనిక పరిపాలన ఏర్పాటుచేయాలని జనరల్ కరియప్ప ప్రకటన చేసినట్టు వచ్చిన వార్తలపై రేపు కాల్ అటెన్షన్ తీర్మానాన్ని అనుమతించడానికి స్పీకర్ నిర్ణయించారని డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. జి. స్వెల్ ప్రకటించారు.

రేపు లోకసభలో కాల్ అటెన్షన్ తీర్మానం చర్చకు రాగలదని శ్రీ స్వెల్ ప్రకటించారు.

ఇంతకుపూర్వం ఈ సమస్యపై లోకసభలో పెద్ద గందరగోళం జరిగింది.

కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేయడంతో సభను మధ్యాహ్న విరామ సమయానికంటే కొన్ని నిమిషాలముందు వాయిదా వేశారు.

జనరల్ కరియప్ప తనను కలుసుకొని తాను చేసిన ప్రకటన పత్రాన్ని చూపించారని పత్రికలలో వచ్చిన వార్తకు ఆ ప్రకటనకు వ్యత్యాసం వున్నదని స్పీకర్ వివరించారు.

కాల్అటెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన తరువాత దానిని వాయిదా వేయరాదని కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యులు పేర్కొన్నారు.

జనసంఘ సభ్యులకు, కమ్యూనిస్టు సభ్యులకు మధ్య కూడా వాగ్వివాదం జరిగింది.

పత్రికలలో వచ్చిన వార్తకు అసలు ప్రకటనకు తేడా వున్నప్పుడు కాల్ అటెన్షన్ తీర్మానాన్ని తాను అనుమతించి వుండవలసింది కాదని స్పీకర్ అన్నారు.

అయినప్పటికీ సభ్యులు సక్రమమని భావించితే తాను అనుమతించగలనని స్పీకర్ ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేసిన తరువాత శ్రీ ఎస్.ఎం. బెనర్జీ, మరికొందరు కమ్యూనిస్టు సభ్యులు నిలబడి "ప్రజాస్వామ్యం జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు.

కమ్యూస్టు సభ్యులు స్పీకర్తో వాగ్వివాదానికి దిగారు.

కొద్దిమంది సభ కార్యక్రమాలకు అంతరాయం కలుగజేస్తున్నారని శ్రీ మదోక్ వ్యాఖ్యానించగా గందరగోళం తిరిగి ప్రారంభమయింది.

పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యకు, శ్రీలలరాజ్ మధోక్కు కూడా వాగ్వివాదం జరిగింది.

దాదాపు ఐదు నిమిషాలసేపు గందరగోళం కొనసాగింది. రొడేషియాపై విదేశాంగ ఉపమంత్రి శ్రీ సూరేంద్రపాల్సింగ్ ప్రకటన చేయడానికి అంతరాయం కలిగింది.

ఇంతసేపు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, మరికొందరు కమ్యూనిస్టు సభ్యులు స్పీకర్ వైపు చేతులు చూపించుతూ నినాదాలు చేస్తున్నారు.

"ఈ పాపిష్టివాన్ని అనుమతించాము" అని వారిలో ఒకరు అన్నట్టు విన్పించింది.

శాసనసభలో సభ్యుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 — "రాజ్యాంగాన్ని రద్దుచేసి సైనిక పరిపాలన ఏర్పాటు చేయాలటూ మాజీ సర్వ సైన్యాధిపతి జనరల్ కరియప్ప చేసినటు చెప్పబడుతున్న వ్యాఖ్యలను శాసన సభ్యులే కాకుండా మొత్తం దేశ ప్రజలు తీవ్రంగా పరిగణించాలి"అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అన్నారు.

లోకసభ కూడా ఈ విషయమై చర్చిస్తున్నదని, "అసెంబ్లీ కూడా ఏమిచేయగలదో పరిశీలించగల"దని ఆయన వివరించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు శాసనసభలో కరియప్ప వ్యాఖ్యానాలను ప్రస్తావించగా స్పీకర్ అలా అన్నారు.

"కరియప్పపై సభ చర్య గైకొనాలి' అని శ్రీ సి. వి. కె. రావు సూచించారు.

జనరల్ కరియప్ప చేసిన "ప్రమాదకరమైన" ప్రతిపాదనపట్ల శ్రీ సి. వి. కె. రావు వావిలాల తమ తీవ్రవిరసనను తెలియజేశారు.

కరియప్ప ఇచ్చిన సలహా ప్రజాస్వామ్యానికే ప్రమాదం తెచ్చిపెట్టిందని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

"ఈ సభ ఆ ప్రకటన పట్ల నిరసనను తెలియజేయాలి" అని శ్రీ వావిలాల అన్నారు.

జనరల్ కరియప్ప ప్రకటనపై తాను వాయిదా తీర్మానం తెస్తున్నట్టు శ్రీ సి. వి. కె. రావు చెప్పారు.

కేంద్ర మంత్రివరం ఉపసంఘ సమావేశంలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 12—కేంద్ర మంత్రి వర్గం అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం సమావేశం నిన్న జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి చర్చించవలేదని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

జనరల్ కరియప్ప పత్రికా ప్రకటన గురించి ఈ సమావేశంలో ప్రస్తావించినట్టు తెలుస్తున్నది.



వయోజన విద్యా ప్రచారానికి కృషిచేసిన శ్రీమతి రుసుమ్ సయానికి రాష్ట్రపతి శ్రీ గిరి ఢిల్లీలో "నెహ్రూ అవార్డు"ను బహూకరిస్తున్న దృశ్యం

పశ్చిమ బెంగాల్ సంక్షోభం

ప్రధాని ఆహ్వానానికి శ్రీ జ్యోతిబసు తిరస్కృతి

అవసరమైతే శ్రీమతి గాంధి కలకత్తాకు వచ్చి చర్చించవచ్చునని తిరుగు జవాబు

కలకత్తా, మార్చి 12—

పశ్చిమ బెంగాల్ సంక్షోభం గురించి చర్చించేందుకై ఢిల్లీ రావలసిందిగా కోరుతూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పంపిన ఆహ్వానాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నేడు ఆమోదించ నిరాకరించారు. సంక్షోభం పరిష్కారం కావలసింది యిక్కడకాని, ఢిల్లీలో కాదని ఆయన శ్రీమతి గాంధికి చెప్పారు.

నేటి సాయంత్రం శ్రీమతి గాంధి తనతో టెలిఫోన్లో మాట్లాడారని, రాష్ట్రంలో ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని రక్షించే అవకాశాలను గురించి పరిశీలించేందుకు తనను ఢిల్లీ రమ్మనమని కోరారని శ్రీ జ్యోతిబసు పత్రికలవారికి చెప్పారు.

ప్రస్తుత చిక్కులకు బాధ్యుడైన ముఖ్యమంత్రి శ్రీ అజయ్ముఖర్జీ ఎలాగూ ఢిల్లీలోనే వున్నాడు. కాబట్టి, సంక్షోభాన్ని అంతం చేయడానికి తగు చర్యలనుగురించి ఆయనతో చర్చించవచ్చునని తాను ప్రధానికి తెలియజేశానని శ్రీ జ్యోతిబసు అన్నారు.

తాను ఢిల్లీ వచ్చినందున ఎలాటి ప్రమోజనం వుండబోదని కూడా ఆయన అన్నారు.

సంక్షోభం కలకత్తాలోనే పరిష్కారం కావాలికాని, ఢిల్లీలో కాదని తన మంత్రివర్గ సహచరులు కొంత మంది అభిప్రాయపడ్డారని శ్రీ బసు అన్నాడు.

విషయాలు చర్చించడానికి కొన్ని గంటల పాటు శ్రీమతి ఇందిరా గాంధియే కలకత్తాకు వచ్చి గడవవచ్చునని ఆయన అన్నాడు.

శ్రీ సిద్ధార్థ శంకర్ రే ప్రయత్నాలు

రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను తప్పించే ఉద్దేశంతో శాసన సభలోని అధికార కాంగ్రెస్ పక్షం నాయకుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రే, నలుగురు బెంగాల్ మంత్రులను ఢిల్లీ రావలసిందిగా టెలిఫోన్ల ద్వారా సందేశాలు పంపాడు.

ఢిల్లీ నుంచి శ్రీ రే మాట్లాడిన నలుగురు మంత్రులలో ఒకరైన శ్రీ సుభోద్ బెనర్జీ ఈ విషయాన్ని పత్రికలవారికి తెలిపాడు. మిగిలిన ముగ్గురు మంత్రులు ; శ్రీయుతులు శంభుఘోష్ (ఫార్వర్డు), డాక్టర్ కనైభట్టాచార్య (ఫార్వర్డు) జతాన్ చక్రవర్తి(రివల్యూషనరీ సోషలిస్టు.)

(మిగతా 4 వ పేజీలో)

ఉత్తర ప్రదేశ్లో పంచదార మిల్లు స్వాధీనం ఉత్తరువు

అమలును నిలుపుదలచేస్తూ సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 12— ఉత్తరప్రదేశ్లోని బులంద్షహర్లో గల పంచదారమిల్లును స్వాధీనం చేసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు అమలును నిలుపుదల చేయాలని నేడు సుప్రీంకోర్టు ఆదేశించింది.

రాష్ట్ర ప్రభుత్వం సంజాయిషీని కోరుతూ ఉత్తరువును పంపాలనికూడా కోర్టు నిర్ణయించింది.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చర్యను సవాలుచేస్తూ, పంచదారమిల్లు యజమాని దాఖలు చేసిన రిట్ పిటిషన్పై సుప్రీంకోర్టు ఇట్టి ఆదేశాలు పంపింది.

పరిశ్రమల అభివృద్ధి-వాటిని క్రమబద్ధం చేసే చట్టంలోని 20 వ నిబంధన ప్రకారం పంచదార మిల్లును స్వాధీనం చేసుకొనడం చట్ట విరుద్ధమని పిటిషనర్ తరపు వాదం.

భారత శాస్త్రవేత్తలలో అసంతృప్తి సమస్య

రాజ్యసభలో ప్రధాని వివరణ

ఉపగ్రహ పథకానికి శ్రీమతి ఇందిరా గాంధి సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 12—

శాస్త్రవేత్తలలో కొంత అసంతృప్తి వున్నమాట యదార్థమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో అంగీకరించారు. వారి కార్యకలాపాలలో మరింత స్వేచ్ఛను యిచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆమె వివరించారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి అడిగిన ప్రశ్నకు ప్రధాని జవాబు చెబుతూ ఈ విషయం పేర్కొన్నారు.

పరిశోధన కృషిని పరింతగా కొనసాగించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినదని ఆమె అన్నారు.

నూతన శాస్త్రీయ, రంగాలలో యువ శాస్త్రవేత్తలను ఏరూపంలో వినియోగించాలని సంకల్పించారు అని శ్రీ సి. డి. పాండే ప్రశ్నించారు.

యువ శాస్త్రవేత్తలలో చాలామంది ఎంతో ప్రతిభావంతులున్నారని, శాస్త్రీయ రంగంలో అభివృద్ధికి వారు కూడా దోహదం చేస్తున్నారని ప్రధాని అన్నాడు.

శాస్త్రీయ పరిశోధన మండలిని వికేంద్రీకరించి వివిధ మంత్రిత్వ శాఖలకు అనుబంధంగా వాటిని చేర్చాలనే ప్రతిపాదనపై తమ అభిప్రాయాలను వెల్లడించడానికి ప్రధాని నిరాకరించారు.

ఈ విషయాలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయని ప్రధాని అన్నారు.

అమెరికా రోదసీ పరిశీలన సంస్థ సహకారంతో ఉపగ్రహ కేంద్రం అభివృద్ధికి జరిగే కృషిని ప్రధాని సమర్థించారు.

1980 వరకు ఇండియా స్వయంగా ఉపగ్రహాన్ని తయారు చేయకూడదని ప్రధాని అన్నారు.

ఉపగ్రహం పథకంలో అమెరికా సహకారాన్ని స్వీకరించడాన్ని శ్రీ కృష్ణ కాంతా విమర్శించారు.

1972, 1974 సంవత్సరాలలో రెండు ఉపగ్రహాలను ఇండియానాలో తయారు చేస్తారని ఆమె అన్నారు.

ఫరాకా ప్రాజెక్టుపై పాకిస్తాన్ ప్రతిపాదన

ఇండియా తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 12 — రాజ్యసభలో నేడు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మాట్లాడుతూ ఫరాకా ప్రాజెక్టు విషయమై ఇటీవల ఇస్లామాబాద్లో జరిగిన చర్చలలో పాకిస్తాన్ కోరిన విధంగా తూర్పు నదీ జలాల వివాదం గురించి రాజకీయ స్థాయిలో సంప్రతింపులు జరపడం రెండవ వాటు కాగలదని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలియజేశారు.

శ్రీ సుందర్సింగ్ భండారీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ రావు ఈ ప్రకటన చేశారు.

ఫరాకా సమస్యపై రాజకీయ స్థాయిలో చర్చలు జరపాలని పాకిస్తాన్ పట్టుదల వహిస్తున్న విషయమై ప్రభుత్వ వైఖరిని తెలియజేయాలని ఆయన కోరారు.

ఇటీవల జరిగిన ఇస్లామాబాద్ చర్చలలో పాకిస్తాన్ లేవనెత్తిన సాంకేతిక అంశాలగురించి డాక్టర్ రావు ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ ప్రతినిధి వర్గం తాము అందజేసిన ప్రాజెక్టు పథకాన్ని అనుసరించి సేద్యంకోసం పద్మా-గంగానది నుంచి నీటిని సరఫరా చేయాలని కోరినట్టు ఫరాకా బరాజ్ వల్ల తూర్పు పాకిస్తాన్కు నష్టాలు వాటిల్లగలవని ఆరోపించినట్టు తెలియజేశారు.

భారత ప్రతినిధివర్గం ఫరాకా ప్రాజెక్టు వల్ల తూర్పుపాకిస్తాన్కు నష్టాలుకలగగలవన్న పాకిస్తాన్ ఆరోపణలు నిరాధారమైనవని తగు సాక్ష్యాధారాలతో నిరూపించినట్టు, పాకిస్తాన్ రూపొందించిన ప్రాజెక్టు స్కీము అవాస్తవికమైనదని, దాని ఆధారంగా నీటిని సప్లయి చేయాలని కోరడం అసమంజసమని కూడా వారు స్పష్టం చేసినట్టు డాక్టర్ రావు తెలియజేశారు.

ఢిల్లీలో వచ్చేనెల 22 న లెనిన్ శతజయంతి

న్యూఢిల్లీ, మార్చి 12— లెనిన్ శతజయంతి రాజధానిలో పెద్దఎత్తున ఏప్రిల్ 22 వ తేదీన ఇక్కడ జరుగుతుంది. ప్రధాన ఉత్సవం విజ్ఞాన భవన్లో జరుగుతుంది. అక్కడ స్మారక తపాలాబిళ్ళ విడుదల చేస్తారు.

ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం

రాష్ట్రశాసనసభప్రశ్నోత్తరాలసమయంలోవెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 12—

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేదనే విషయం నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడైంది. అంతేగాకుండా ఒక శాఖ ఏమిచేస్తున్నదో రెండవ శాఖకు తెలియకుండా పోతున్నదని కూడా వెల్లడైంది.

ఒక నిర్దిష్ట కాలంలోని నిబంధనల ప్రకారం, పలానా ప్రాంతం ప్రాజెక్టు క్రింది ఆయకట్టులో వుందని రెవిన్యూ అధికారి సర్టిఫికెట్ ఇవ్వనిదే, వ్యవసాయదారులకు బుల్డోజర్లు లభ్యమయ్యేవి కావు. కాని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద చేరని సర్వేనెంబర్లు చెరువు లోతట్టు భూమిని, వ్యవసాయేతర ఆయకట్టు ప్రాంతంగా గుర్తించింది. అయితే, అది ఏ విధంగా జరిగిందో ఎవరికీ తెలియదు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు, ఆ భూమి ఆయకట్టులో చేర్చలేదని రెవిన్యూ మంత్రి అంగీకరించారు.

మలేరియా నిరోధక పథకం కారణంగా ఆ భూమిని ఆయకట్టు క్రింద చేర్చలేదని, మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ నారపరెడ్డి చెప్పారు. ఆ భూమి పరామర్శకులకు బుల్డోజర్లు ఇవ్వడం క్రమ విరుద్ధమని అంగీకరించారు.

బుల్డోజర్లను సప్లయిచేసే మార్కెటింగ్ శాఖ మంత్రి మాట్లాడుతూ, ఎవరుగాని బుల్డోజర్లు సప్లయి చేయడమే తమ శాఖ పని అని చెప్పారు.

గ్రామ పంచాయతీకి మంచినీటి పథకం

గ్రామ పంచాయతీని మునిసిపాలిటీలో కలిపివేయడం వల్ల, 16 వేల రూపాయల విలువగల యంత్రాలను కొన్నతరువాత గ్రామ పంచాయతీ మంచినీటి పథకం విరమించిన ఉదంతం ఒకటి తెలిసింది.

విశాఖపట్నం జిల్లా మలకపురం పంచాయతీకి, 66 వేల రూపాయలు వ్యయంఅయ్యే మంచినీటి పథకం 1961 లో మంజూరు అయింది. ఆ సంవత్సరం 16 వేల రూపాయల విలువగల యంత్రాలను ఆ పంచాయతీ కొనుగోలు చేసింది. కాని, ఆ పంచాయతీని తరువాత విశాఖపట్నం మునిసిపాలిటీలో చేర్చారు. కొత్తగా మునిసిపాలిటీలో చేర్చిన గ్రామాలకు మంచినీటి సరఫరాను మునిసిపాలిటీ 25 లక్షల రూపాయల వ్యయం అయ్యే పథకాన్ని తరువాత రూపొందించింది. కాని, మునిసిపాలిటీకి నిధులు లేనందున, ఆ పథకాన్ని అమలు జరుపలేదు. దానిఫలితంగా ఆగ్రామానికిమంచినీరు లేకుండాపోయింది. ఆగ్రామం ప్రత్యేక పంచాయతీగానైనా వుంటే పైపుల ద్వారా మంచినీరు అయినా లభించివుండేది.

అసెంబ్లీలో సభాధ్యక్షుని పట్టుకొన్న దోమలు

హైదరాబాద్, మార్చి 12— దోమలనేవి మురికివాడలలో, పట్టణాలలో ప్రజలను రాత్రిపూట సుఖంగా నిద్రపోనీయకుండా చేయడమే కాదు రాష్ట్ర శాసనసభాధ్యక్షుని కూడా వదిలిపెట్టలేదు. ఎట్టకేలకు సభాధ్యక్షుడు పట్టుకొంటూ దాడిపెట్టాడన్న వీడియో నేడు శాసనసభలో చెలిపోయింది.

మీరేవండీ... మీకు అవందం ఇచ్చేవండీ!

ఎరతో మృదువైన, ఎంతో ఊరట గూర్చే, వర్జీనియా పొగాకుల మేలైన మిశ్రమం.

ఎస్క్వైర్ ఫిల్టరు సిగరెట్లు

ఎస్క్వైర్ త్రాగండి, విదేశ ద్రవ్యం ఆదాచేయండి.
విదేశ ద్రవ్యపు టాదాయే విదేశ ద్రవ్యపు టార్జన.

గోల్డెన్ టొబాకో కం.
ప్రైవేట్ లి. బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (E) 3 TCL

లోకంతీరు



"మంత్రిగారి దర్శనంకోసం ఎలాగూ తిరపతి వెడుతున్నారుగా? పనిలో పని, దేవుడి దర్శనం కూడా చేసుకురండి."

1970 మార్చి 13 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ శు॥ షష్ఠి
షష్ఠి: మ॥ 1–11 కృత్తిక: ఉ॥ 11–33
వర్జ్యం: తె॥ 4–28 నుంచి 6–10 వరకు

* * *

1970 మార్చి 14 శనివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ శు॥ సప్తమి
సప్తమి: మ॥ 2–03 రోహిణి: మ॥ 12–57
వర్జ్యం: రా॥ 8–02 నుంచి 9–46 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

తూర్పు నదీ జలాల వివాదం

ఇండియాను చికాకుపెట్టడానికి పాకిస్తాన్

కాశ్మీర్ వివాదం చాలక తూర్పు నదీజలాల సమస్యను వినియోగించుకుంటున్నది. గంగా నదిపై ఇండియా నిర్మిస్తున్న ఫరాకా బరాజ్ తనకు అపకారం చేస్తుందని, దాన్ని నిలిపి వేయాలని పాకిస్తాన్ వాదం.

ఫరాకా బరాజ్ వల్ల తూర్పు పాకిస్తాన్‌లో తాను నిర్మించదలచిన ప్రాజెక్టుకు నీరు అందబోదట. ఆ ప్రాంతం ఎడారిగా మారిపోతుందట. అదీ పాకిస్తాన్ లేవనెత్తిన వివాదం.

ఈ సమస్యపై ఇప్పటికి పెక్కుసార్లు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య చర్చలు జరిగాయి. తూర్పు పాకిస్తాన్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టుకు ఎంత నీరు కావలసి వస్తుందో సాంకేతిక వివరాలు తెలుపవలసిందిగా ఇండియా మొదటనే కోరింది. పాకిస్తాన్ మొదటగా అయిదు వేల క్యూసెక్కుల నీరు తనకు అవసరమని తెలియజేసింది. ఆ తర్వాత ఒక్కొక్క సమావేశం జరిగినప్పుడల్లా దాని నీటి అవసరాల అంచనాలు పెరిగిపోతూ వచ్చాయి. ఇప్పుడు తనకు 49 వేల క్యూసెక్కుల నీరు అవసరమని అది చెబుతున్నది. ఎక్కడి అయిదు వేల క్యూసెక్కులు, ఎక్కడి 49 వేల క్యూసెక్కులు?

నిజానికి గంగానదిపై పాకిస్తాన్‌కు గల హక్కు చాలా స్వల్పం. గంగానది ప్రధానంగా భారతీయ నది. ఇండియా గుండా అది 1500 మైళ్ల ప్రవహిస్తుండగా తూర్పు పాకిస్తాన్‌లో దాని ప్రవాహమార్గం 80 మైళ్ళు మాత్రమే. అయినప్పటికి పాకిస్తాన్‌తో పేచీని పెంచుకొనడం ఇష్టంలేక ఈవిషయమై దానితో చర్చలకు, దాని కోర్కెల పరిశీలనకు ఇండియా అంగీకరించింది. ఈ ఔదార్యాన్ని గుర్తించకుండా పాకిస్తాన్ గంగా నదీ జలాల సమస్యను ఒక పెద్ద వివాదంగా చేయడానికి పూనుకున్నది. దీనికి కారణం ఊహించడం కష్టంకాదు. ఇండియా ప్రతి విషయంలో తనతో పేచీకి తలపడుతున్నదని ప్రపంచానికి చాటి చెప్పడం పాకిస్తాన్ ఆశయం. తాను ఎంతో ఉదారంగా ప్రవర్తిస్తుండగా ఇండియా నిష్కారణంగా రయ్యానికి కాలు దువ్వుతున్నదని ప్రచారం చేయడానికి దీనినొక సాకుగా అది వినియోగించుకుంటున్నది.

ఈ కారణంచేతనే పాకిస్తాన్ ఈ వివాదాన్ని రాజకీయ స్థాయిలో చర్చించాలని కూడా కోరుతున్నది. ప్రస్తుతం చర్చలు సాంకేతిక స్థాయిని దాటి సెక్రటరీ స్థాయిలో జరుగుతున్నాయి. ఇస్లామాబాదులో ఇటీవల ఉభయదేశాల మధ్య సెక్రటరీ స్థాయిలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా సమాప్తమైనాయి. తిరిగి న్యూఢిల్లీలో త్వరలో సమావేశమై చర్చలు జరపడానికి వారు నిశ్చయించారు. అప్పుడైనా వివాదం ఒక కొలిక్కి రాగలదని చెప్పలేము.

చర్చలను రాజకీయ స్థాయికి తీసుకువెళ్ళాలని, అప్పుడు అవి విఫలమైతే అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి ఇండియాను ఒప్పించవచ్చునని పాకిస్తాన్ ఎత్తుగడ. ఇందుకు ఇండియా ఎన్నడు అంగీకరించబోదని రాజ్యసభలో ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటించడం ముదావహం.

పాకిస్తాన్ చెబుతున్నట్టు దాని సమస్య తూర్పు పాకిస్తాన్ ప్రాజెక్టులకు నీరు చాలకపోవడం కానేకాదు. ఏటేటా విస్తార భూభాగం వరదలతో జలమయమై పోవడమే దాని సమస్య. ఫరాకా బరాజ్ వల్ల దానికి కూడా మేలు చేకూరుతుంది. అయినా, అది ఆ ప్రాజెక్టుపై పేచీ పెడుతున్నదంటే దానికి రాజకీయ దురుద్దేశాలున్నవనే భావించాలి.

పంచాయతీరాజ్ పద్దుపై చర్చ

(వ పేజీ తరువాయి)

గ్రామస్థాయి కార్యకర్తలు, మంత్రులు వచ్చినప్పుడు ఊరేగింపులు ఏర్పాటు చేయడానికి పనికివస్తారు కాని వారికేమి పనులు లేవని శ్రీ వావిలాల అన్నారు.

పంచాయితీ ఎన్నికలు వస్తున్నాయంటే ఎంతో భయం వేస్తుంది. ఎన్ని హత్యలు జరుగుతాయో అనిపిస్తుందని శ్రీ వావిలాల అన్నారు.

శ్రీ శనక్కాయలఅంకమ్మ మాట్లాడుతూ, గుంటూరు జిల్లాలో పొగాకువల్ల సాలీనా 150 కోట్లు సెంట్రల్ ఎక్సయిజ్‌వల్ల, 40 కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నదని అన్నారు.

వీటిలో నుంచి కనీసం 10 శాతమైనా మున్సిపాల్టీలకు కేటాయించి అక్కడిరోడ్లను అభివృద్ధి చేయాలని సూచించారు.

శ్రీ ఇద్రీ విశాఖపట్టి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో పాత పట్టణం అభివృద్ధిపట్ల శ్రద్ధ వహించాలని, చతుర్థ ప్రణాళికలో 11 మునిసిపాలిటీలకు నీరు, డ్రయినేజి సౌకర్యాలు కలిగిస్తామని పద్దులో సూచించారని వాటిని అమలుపరచితే చాలా సంతోషమని అన్నారు.

పట్టణాల పరిస్థితి

డాక్టర్ టి. ఎస్. మూర్తి మాట్లాడుతూ, పట్టణ ప్రాంతంలో ప్రజల జీవనస్థితి దుర్భరంగా వున్నదని, ఇండ్ల పన్నులతో, ఆస్తి పన్నులతో రకరకాల పన్నుల బాధలతో దుర్భరంగా వున్నదని అన్నారు.

మునిసిపాలిటీలలో ఎగ్జిక్యూటివ్ కమిటీలను రద్దుచేయాలని సూచించారు.

శ్రీ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గ్రామసీమలలో పట్టణాలలో అభివృద్ధి జరగలేదనడం అన్యాయ మన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్ మాట్లాడుతూ, మునిసిపాలిటీల పద్దు కింద కేటాయించిన అరు కోట్లు చాలదన్నారు.

డబ్బు చాలినంత ఇవ్వనప్పుడు అభివృద్ధి ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. సమీపపు నుంచి ప్రాథమిక విద్యను తీసివేసి విద్యాశాఖకు ఇవ్వాలని సూచించారు.

శ్రీ డి. వెంకటేశం మాట్లాడుతూ, పంచాయతీ రాజ్‌లో వెంగళరావు కమిటీ నివేదిక అభిప్రాయాలను అమలుజరపాలని అన్నారు.

శ్రీ రహమతుల్లా మాట్లాడుతూ, మునిసిపాలిటీలలో ఇండ్లపన్ను రెంటల్‌వాల్యూమీద నిర్ణయించడం అన్యాయ మన్నారు.

శ్రీ కె. ఎస్. నారాయణ

తెలంగాణా ప్రజల్ సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ చర్చను ముగిస్తూ పురపాలక సంఘాలకు ఆర్థిక సహాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు విమర్శించారు.

అప్పులను మున్సిపాల్టీలు తీర్చలేవన్న వాదనపై ప్రభుత్వం అప్పులు ఇవ్వడంలేదని ఆయన అన్నారు.

పురపాలక సంఘాలనుంచి పన్నులు విధించే అధికారాలలో చాలావరకు ప్రభుత్వం తీసుకొన్నదని, కనుక అప్పులు ఇవ్వడానికి నిరాకరించే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదని శ్రీ నారాయణ అన్నారు.

హైదరాబాద్ పురపాలక సంఘం పరిపాలనలో ప్రభుత్వం జోక్యం చేసుకొనడం వల్ల ప్రభుత్వానికి, పురపాలక సంఘానికి ఘర్షణ వచ్చిందని అన్నారు.

నియంతృత్వ వైఖరితో హైదరాబాద్ నగరపాలక సంఘం ఇండ్ల ఎన్నులు ఏర్పరచనందుచే శ్రీ నారాయణ విమర్శించారు.

తెలంగాణా ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి పరచడానికి తగినన్ని చర్యలు గైకొనడం లేదని ఆయన విమర్శించారు.

పరిస్థితులపట్ల నిస్సహాయంగా వుంటున్నందువల్ల పురపాలక మంత్రి రాజీనామా ఇవ్వాలని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు సూచించారు.

పురపాలక సంఘాలలో పరిస్థితులు తాడో పేడో తేల్చుకొనే స్థితికి ఏర్పడిందాయని ఆయన అన్నారు.

పౌరులకు సౌకర్యాలు కల్పించడానికి, నిబంధనలు అవసరాలను తీర్చడానికి పురపాలక సంఘాలవద్ద నిధులులేవని, విద్యా సంస్థలకు రెండు కోట్ల రూపాయిల బకాయిలు చెల్లించవలసివుందని, దీనికి అంతటికి ప్రభుత్వాన్ని నిందించవలసి వుందనిడాక్టర్ చలపతిరావు అన్నారు.

శ్రీ జి. సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రాథమిక, ఆరోగ్య కేంద్రాలకు మండల సప్లయి జరగడంలేదని అన్నారు.

'మున్సిపాల్టీలు మురికికూపాలు'

శ్రీ సి. వి. కె. రావు మాట్లాడుతూ పురపాలక సంఘాలు మురికి కూపాలు అయినాయని అన్నారు.

శ్రీ కాజ రామనాథం మాట్లాడుతూ అవినీతి పెరుగుతున్న సమితి అధ్యక్షులను శిక్షించడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతున్నదని, ఇది పరోక్షంగా అవినీతిని ప్రోత్సహిస్తున్నదని అన్నారు.

సర్వంచిగా వున్న పుడు ఆరోపణలు చేయబడిన వ్యక్తి ఉప్పల్ మునిసిపాలిటీలోగా సమితికి ఎన్నిక అయిన సందర్భాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వానికి నివేదించవలసిన పని లేకుండా పంచాయతి ప్రెసిడెంట్‌ల అవినితి కేసులను పరిష్కరించే అవకాశాలు జిల్లా కలెక్టరుకు ఇవ్వాలని శ్రీ రామనాథం సూచించారు.

ఎమ్మెల్యేగా సభ్యుడు శ్రీ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ పురపాలక సంఘాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలని కోరారు.

శ్రీ వి. వెంకటేశం మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల అభివృద్ధికి తగినన్ని ఆర్థిక వనరులు సమకూర్చాలన్నారు.

చైనా, పాక్ దురాక్రమణల తర్వాత మన రక్షణ శక్తి

శ్రీ కె. రంగస్వామి

తర్వాత జరిగిన పాక్ దురాక్రమణను ఇండియా జయప్రదంగా ఎదుర్కొనగలిగింది.

చైనాలో యుద్ధంకాగానే అమెరికా, బ్రిటన్, రెండు కామన్వెల్త్ రాజ్యాలు ఇండియాకు 60 కోట్ల రూపాయల విలువగల సైనిక సహాయాన్ని వాగ్దానం చేశాయి, ఈ మొత్తంలో సగాన్ని అమెరికా యివ్వగలసన్నది.

ఇంతలో చైనా యుద్ధ విరమణ చేయడంవల్ల అంతా తప్పబడింది. బ్రిటన్, ఆస్ట్రేలియాలు రైఫిల్సు, మందుగుండు సామగ్రి సప్లయి చేయగా, రేవాణా విమానాలను కొనడానికి ఇండియాకు కెనడా ఋణమిచ్చింది. అమెరికా కూడా కొన్ని రవాణా విమానాలను, రాడార్లను, స్నిగ్లింగ్ సామగ్రిని యిచ్చింది. అన్ని రకాల మందుగుండు సామగ్రిని ఉత్పత్తి చేసే ఆరు ఫ్యాక్టరీలను ఇండియాలో నెలకొల్పడానికి అమెరికా అంగీకరించింది. అమెరికాలో పూడిదీసిన ఒక ఫ్యాక్టరీని బొంబాయి సమీపంలో వెరంగాన్‌లో నెలకొల్పడం కూడా జరిగింది.

ఏ దేశం నుంచి సహాయం లభించినా, దాన్ని స్వీకరించడమే అప్పట్లో ఇండియా లక్ష్యం. ఇండియా ఏ దేశం నుంచి సైనిక సప్లయిలు స్వీకరించినా వాటికి వెంటనే ఆయా దేశాల కరెన్సీలో చెల్లించి వేయడం జరిగింది.

సాధారణంగా అలభ్యమైన సైనిక విమానాలను సోవియెట్ రష్యా ఇండియాకు సప్లయి చేసింది. ఏ ఇతర దేశం వీటిని ఇండియాకు సప్లయి చేయడానికి ముందుకు రాలేదు.

నేడు ఇండియా తనకు కావలసిన రైఫిల్స్‌ను, స్టెన్‌గన్‌లను, తేలికరకం మెషిన్‌గన్‌లను, ఫిరంగులను తయారు చేసుకుంటున్నది. ఇదివరకు వుండే బ్రిటిష్ రకం 25 పౌండ్ల శతఘ్నిస్థానంలో ఇప్పుడు మనదేశంలో తయారైనవి వచ్చాయి. స్వీడిష్ సహకారంతో విమాన ధ్వంసక శతఘ్నులు కూడా ఇప్పుడు మన దేశంలోనే తయారవుతున్నాయి. టాంకులు, విమానాలకు కావలసిన మందుగుండు సామగ్రిలోనూ అన్నిరకాల మందుగుండు సామగ్రి నేడు ఇండియా తనకు తానుగా తయారు చేసుకో గలుగుతున్నది. పఠాన్‌కోట్ సమీపంలోని ఆవడిలో బ్రిటన్ సహకారంతో ఇండియా టాంకులను ఉత్పత్తి చేసుకుంటున్నది. టాంక్ ధ్వంసక మిసైల్స్ ఫ్రెంచిసహకారంతో తయారవుతున్నాయి. "జొంగా" దీపలను ఇండియా తనకు తానుగా నిర్మించుకొంటున్నది. జపాన్ సహకారంతో ఒక టన్ను "విస్పాన్" పెట్రోలు వాహనాలు నిర్మించబడుతున్నాయి. జర్మనీ సహకారంతో మూడుటన్నుల "శక్తిమాన్" ట్రక్కులు తయారవుతున్నాయి.

ఇక వైమానికదళానికి సంబంధించినంత వరకు ఇండియా తనకు కావలసిన హెచ్.ఎఫ్ 24 ఫైటరు విమానాలను బెంగుళూరులో నిర్మించుకుంటున్నది. ఫ్రాన్సు నుంచి వచ్చిన మిస్టర్ విమానాలు, బ్రిటన్ నుంచి వచ్చిన హంటర్ విమానాలు ఇండియాలో వున్నాయి. నాట్ ఫైటర్లు ఇండియాలోనే ఉత్పత్తిఅవుతున్నాయి. ఫ్రెంచి వారి సహకారంతో హెలికాప్టర్లు కూడా ఇండియాలోనే తయారవుతున్నాయి. బ్రిటిష్ సహకారంతో ఆర్. ఎస్. 748 రవాణా విమానాలు కాన్పూర్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. సోవియెట్ రష్యా తోడ్పాటుతో ఇండియా మిగ్ 21 ఫైటర్లను తయారు చేస్తున్నది.

ఇక నౌకాదళం విషయం. బ్రిటిష్‌వారి సహకారంతో బొంబాయిలో ఫ్రిగేట్లను తయారు చేసుకుంటున్నాము. గస్తీనౌకలను కూడా ఇండియాలో నిర్మిస్తున్నాము. రష్యానుంచి ఇండియా జలాంతర్గాములను ఖరీదు చేసింది. ఎందువల్లనంటే, ఏ ఒక్క దేశం వాటిని ఇండియాకు అమ్మడానికి ముందుకు రాలేదు. రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, స్వీడన్, చెకోస్లొవాకియా, యుగోస్లావియా, ఆస్ట్రేలియాలతో ఎప్పుడు సహకారమైతే ఇండియా ఒప్పందాలుచేసుకున్నది, ఇంకా ప్రపంచంలోని అనేక దేశాలతో ఇండియా రక్షణోత్పత్తుల విషయంలో ఒప్పందాలు చేసుకున్నది. ఇండియాలోనికి రక్షణోత్పత్తి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆసక్తి చూపని అమెరికాతో మాత్రం ఇలాంటి ఒప్పందాలు జరగలేదు.

1962 లో ఇండియా ఉత్పత్తి చేసిన రక్షణోత్పత్తుల విలువ 35 కోట్లు; ఇప్పుడు 170 కోట్లు. ఇది సంతృప్తికరమైన అభివృద్ధి. ఎర్రస్థితి రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్నది.

అలీనరాజ్యాల కొలంబో సమావేశం

—అంతరంగం—

పాకిస్తాన్ సమస్యపై చర్చ జరగబోదట

కొలంబో, మార్చి 12 — కొలంబోలో మార్చి 22, 23 తేదీలలో జరగనున్న తొమ్మిది అనియన్ అలీన రాజ్యాల అధికార స్థాయి సమావేశం త్వరలో ఏర్పాటు కానున్న తటస్థరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలోగాని, తర్వాత శిఖరాగ్ర సభలోగాని పాకిస్తాన్ వంటి దేశాలు పాల్గొనడానికి అర్హమైనవా కాదా అన్న విషయాన్ని చర్చించడానికి తగినట్టిదికాదని ఇక్కడ అధికార వర్గాలు వివరించాయి.

కొలంబో సమావేశంలో పాకిస్తాన్ సమస్య గురించి నేపాల్ ప్రస్తావించి వచ్చునని భారతీయ వార్తాసంస్థ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఈ వర్గాలు తమ అభిప్రాయాన్ని వెల్లడించాయి.

నేపాల్‌గాని, ఇతర ఏ దేశమైన గాని పాకిస్తాన్ సమస్యను-లేదా అట్టి ఇతర సమస్యలను ప్రస్తావించడానికి వీలున్నప్పటికీ, ఆతిథేయ రాజ్యంగా సింహళం విదేశాంగశాఖ కార్యదర్శుల సమావేశం అట్టి విషయాలను చర్చించడానికి యోగ్యమైనది కాదని అభిప్రాయ పడుతున్నట్టు అధికారవర్గాలు వివరించాయి.

బొంబాయిలో ప్రముఖ కార్మిక నాయకుని సతీమణి దారుణహత్య

బొంబాయి, మార్చి 12—ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ వి. బి. కార్నిక్ సతీమణి శ్రీమతి విమలాబాయ్ కార్నిక్‌ను నేటి తెల్లవారుఝామున ఆమెను నివాస గృహంలోనే ఒక దొంగ గొంతునులిమి హత్య చేశాడు.

గొంతు పిసికిపిసి అంచారాను పలగొటిన తరువాత దొంగ పారిపోయాడని పోలీసులు చెప్పారు.

శ్రీమతి కార్నిక్‌కు హృద్రోగంకూడా వున్నదట.

ఆమె వయస్సు 63 సంవత్సరాలు.

శ్రీ కార్నిక్ కార్మికశాఖ ద్వారా ఎస్టేట్ జనరల్ వెళ్లారు. ఆయన తిరిగి నేటి ఉదయం ఇంటికి వచ్చేసరికి ఆమె మరణించినట్టు కనుగొన్నారు.

తంజావూర్ లైబ్రరిలోని తెలుగు లిఖిత పత్రులు

మైక్రోఫిల్ములు తీస్తున్నారట

హైదరాబాద్, మార్చి 12—తంజావూరు లైబ్రరీ, సరస్వతీ మహల్‌లో ఇంతవరకు ముద్రించబడని తెలుగు లిఖిత ప్రతుల మైక్రో ఫిల్ములను రాష్ట్ర ప్రభుత్వం తీస్తున్నదని అసెంబ్లీలో విద్యా మంత్రి శ్రీ నరసింహారావు నేడు ప్రకటించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ఒక అల్ప వ్యవధి ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ మైక్రో ఫిల్ములు తీయడం ఫిబ్రవరి ఏడవ తేదీన ప్రారంభమైందని ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఆ పని పూర్తి కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక వివాదం

"కరపత్రంతో యంగ్ టర్క్స్‌కు సంబంధంలేదు"

సుప్రీంకోర్టులో శ్రీ అమృత నహతా వివరణ

న్యూఢిల్లి, మార్చి 12—

రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో తాను, ఇతర యంగ్‌టర్క్స్ శ్రీ సంజీవరెడ్డికి వ్యతిరేకంగా శ్రీ వి. వి. గిరిలో పొత్తు పెట్టుకొని ఒక కరపత్రాన్ని ప్రకటించినట్టు చేసిన నిందాపూర్వక ఆరోపణను పార్లమెంటు సభ్యుడు శ్రీ అమృత నహతా (అధికార పక్ష కాంగ్రెసు) నేడు సుప్రీంకోర్టులో బదిలీచారు.

రాష్ట్రపతిగా శ్రీ గిరి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణ సందర్భంలో ఆయన సాక్ష్యమిస్తూ, తన జీవితంలో ఒకే ఒకసారి తప్ప ఎన్నడు శ్రీ గిరిని చూడలేదు "అని అన్నారు. అది కూడా శ్రీ గిరి గెలిచినప్పుడు ఆయనను అభినందించడానికి తాను వెళ్ళినట్టు శ్రీ నహతా తెలిపారు.

ఈ కరపత్రంతో ఏ రూపంలోనైనా తనకు సంబంధం వున్నదనే నిందారోపణను ఆయన ఖండించారు.

ప్రాసిక్యూషన్‌ట ధయపడి ఆ కరపత్రంపై సంతకం చేయలేదని పిటిషనర్ తరపున న్యాయవాది చేసిన సూచనను ఆయన ఖండించారు. "రహస్య కార్యకలాపాలకు నేను దిగాను. నేను కరపత్రం తీసుకురా సంకల్పించినట్టయితే బహిరంగంగా నా పేరుతో తీసుకువస్తాను" అని అన్నారు.

ప్రాసిక్యూషన్ అంటే తాను భయపడనని ఆయన అన్నారు.

తనను పెక్కు పర్యాయాలు ప్రాసిక్యూట్ చేసారని శ్రీ నహతా అన్నారు.

ఒక పర్యాయం సినిమా హాలులో బాంబు పేల్చినందుకు ప్రాసిక్యూట్ చేశారని అప్పుడు తాను చదువుకొంటున్నానని, అది స్వాతంత్ర్య ఉద్యమం రోజులని అన్నారు.

శ్రీ గిరి ఎన్నికను రక్షించడానికి అబద్ధం చెబుతున్నట్టు చేసిన ఆరోపణను ఆయన ఖండిస్తూ తాను ప్రమాణంచేసి నిజంచెబుతున్నానని, తాను ఎన్నడు అబద్ధం చెప్పనని అన్నారు.

తాను సెంట్రల్ హాలులో కరపత్రాలను పంచుతున్నట్టు శ్రీ వెంకటసుబ్బయ్య చేసిన ఆరోపణను శ్రీ నహతా ఖండించారు.

సెంట్రల్ హాలులో కరపత్రాలను పంచటం నిషిద్ధమని పార్లమెంటు సభ్యులమైన తాము ఈ నిబంధనలను విధేయతతో అనుసరిస్తామని శ్రీ నహతా అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సురాజ్ ఖాన్‌కు కరపత్రం యిచ్చారా అని ప్రశ్నించగా," ఆయన ఎవరో నాకు తెలియదు. ఆయనను నేను గుర్తించలేను" అని అన్నారు.

నెల్లూరు, మార్చి 12— మాజీ మంత్రి కీర్తిశేషులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 63వ జయంతి సందర్భంగా 17వ తేదీన నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎస్.పి.ఎస్ పేరటకు అన్నదానం, హరికథా కాలక్షేపాలను జరపడానికి నిర్ణయించినట్టు సంఘ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మణరెడ్డి తెలియపరచారు.

గ్రుడ్లను పొదిగించడానికి నూతన పద్ధతి

హైదరాబాద్, మార్చి 12 — హైదరాబాద్ జిల్లా పొద్దటూరు జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న బి. మల్లయ్య అనే విద్యార్థి అదు గ్రుడ్లను విజయవంతంగా తానే స్వయంగా రూపొందించిన పద్ధతిలో పొదిగాడు.

ఫిబ్రవరి 15 వ తేదీన ఆరు గ్రుడ్లను ఉలెన్ రగ్గులో కప్పి పుంచాడు. తరువాత ఉలెన్ స్వెట్టరులో కప్పివుంచాడు.

రోజుకు మూడుసార్లు వాటి స్థానాన్ని మార్చేవాడు.

21 వ రోజున మూడు పిల్లలు బయటకు వచ్చాయి. 23 వ రోజున మిగిలిన మూడు బయటకు వచ్చాయి.

మల్లయ్య సాధించిన విజయానికి ఉపాధ్యాయ సంఘటన అభినందించింది.

మూడు పిల్లలలో ఒకదానిని పిల్లి తినివేసింది.

సుభాస్ బోస్ అదృశ్యం: దర్యాప్తు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 12 — నేతాజీ సుభాస్ చంద్రబోస్ 'అదృశ్యమైపోయిన' సంఘటనపై కేంద్ర ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమిస్తుంది. ఆ కమిషన్‌లో ఒకే ఒక సభ్యుడు వుంటాడు.

ఈ కమిషన్‌కు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి నాయకత్వం వహించాలని నిన్న అధికారపూర్వకంగా తెలిసింది.

సుభాస్ బోస్ "అదృశ్యం" కావడానికి సంబంధించిన వివిధ పరిస్థితులపై ఈ కమిషన్ దర్యాప్తు చేస్తుంది.

కమిషన్‌ను నియమిస్తున్నట్టు ప్రభుత్వ ప్రకటన నిన్న రాజ్యసభలో హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా ప్రకటించారు.

డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటనపై విమర్శలు

కావేరీ నదీజలాల సమస్యపై మైసూరు అసెంబ్లీలో చర్చ

బెంగుళూరు, మార్చి 12— కావేరీ నదీ జలాల వివాదం గురించి పార్లమెంట్‌లో మార్చి 10 వ తేదీన ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చేసిన ప్రకటన పట్ల ఉత్పన్నమైన పరిస్థితిపై మైసూరు అసెంబ్లీలో నేడు చర్చ జరిగింది.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ హెచ్. ఎస్. నంజేగౌడ చర్చను ప్రారంభిస్తూ, డాక్టర్ రావు, కేంద్ర ప్రభుత్వం పక్షపాత దృష్టితో వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు.

1924 ఒప్పందం చెల్లనేరదని, అది అప్పటి శక్తివంతమైన మద్రాసు ప్రభుత్వం ఒత్తిడివ్వాలా మైసూరు సంస్థానంతో చేసికొన్న ఒప్పందమని శ్రీ గౌడ వాదించారు.

మైసూరు ప్రభుత్వం నదీజలాల ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టు డాక్టర్ రావు ఆరోపించారని, అయితే, తమిళనాడు ప్రభుత్వం అతిక్రమణల గురించి ఆయన ఒక్క మాట కూడా చెప్పలేదని ఆయన విమర్శించారు.

శ్రీ చెన్నబసప్ప మాట్లాడుతూ, డాక్టర్ రావు ప్రకటన "చాల అప్రతిష్ఠాకరమైనదా" వి అభివర్ణించారు.

ప్రాజెక్టుల పనులను నిలుపుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించే అధికారం కేంద్రానికి లేదని ఆయన వాదించారు.

సిద్ధాంత వ్రాతిపదికపై రాజకీయ పక్షాలు

—అంతరంగం—

కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి వివరణ

అహమ్మదాబాద్, మార్చి 12— సాధ్యమైనంత త్వరలో సిద్ధాంత ప్రాతిపదికపై రాజకీయఎత్తులు సమీక్షకావడంవల్ల కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా సుముఖత వ్యక్తపరచారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా ఇట్టిపరిణామం వాంఛనీయమని ఆయన అన్నారు.

దేశంలో చివరకి మూడు పక్షాలు మిగలగలవని ఆయన అన్నారు.

ఒకటి. తీవ్రవాద పక్షం, రెండు: అభ్యుదయ సోషలిస్టు పక్షం, మూడు. మితవాద పక్షం.

తీవ్రవాద పక్షంలో హింసాయుత చర్యలపై విశ్వాసం వున్న నక్సలైట్సులను కూడా ఆయన చేర్చారు.

మితవాద పక్షంలో ప్రతిపక్షం కాంగ్రెసు స్వతంత్ర, జనసంఘం; అభ్యుదయ సోషలిస్టు పక్షంలో అధికారకాంగ్రెసు, పి.ఎస్.పి. ఎస్ ఎస్.పి.లను చేర్చారు.

చండీఘర్, మార్చి 12— వ్యవసాయ సంబంధపై పన్ను పరిమితి ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అకాలీదళ్ సుప్రీంకోర్టులో దావా వేయాలనని దళ్ నాయకుడు సంత్ ఫతేసింగ్ మొన్నఇక్కడ విలేకరులకు చెప్పారు.

వ్యవసాయ సంబంధపై పన్నును వ్యతిరేకించడానికి అకాలీదళ్ రాజ్యాంగబద్ధమైన అన్ని చర్యలు గైకొనగలదని ఆయన అన్నారు.

అయితే ఎన్ని చెల్లింపవద్దని మాత్రం దళ్ ప్రజలకు చెప్పలేదని ఆయన అన్నారు.

జనవాక్కం

శివాలయం పునరుద్ధరణ

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా పటమట గంగానమ్మ గుడి సమీపాన కొండమీద శివలింగం వెలసి ఎన్నో వందల సంవత్సరాలైనది. ఈ లింగం చోళరాజుల కాలంనాటిదని కథనం. దీనికి వారు పూజలు చేసినట్లు తెలుస్తున్నది. కడవకొల్లు జమిందారు కాలంలో ఈ కొండమీద పెండ్లిండ్లు జరుగుచుండేవట. లోగడ ఈ కొండదగ్గరగా కోనేటికూడా వున్నది. ప్రస్తుతం ఆ కోనేరు గుర్తులు వున్నాయి.

పూర్వం ఈ శివలింగం అభిషేకం నిమిత్తం ఒక ఏనుగు బంగారు కడవతో కృష్ణానదికి వెళ్ళి ప్రతి నిత్యం తీర్థం తీసుకొనివచ్చి శివలింగానికి అభిషేకం చేసేదట. ఆ ఏనుగు కృష్ణానది నుంచి శివలింగం వరకు వచ్చిన దాటుడు "తీర్థాల దాట" అని పేరు. ప్రస్తుతం కూడా ఆ దాటుడు తీర్థాలదాట అనే పేరు.

ఇక్కడ శిలాశాసనాలు కూడా వున్నాయి. లోగడ కొండ చుట్టూ కోటకూడా వున్నదని పెద్దలు చెబుతారు. ప్రస్తుతం ఆ కోట శిథిలమైనది. సుమారు పంద సంవత్సరాలకాలు కూడా కొండపై పెండ్లిండ్లు జరిగినవని పెద్దలు చెప్పారు. సుమారు 80 సంవత్సరాల నుంచి ఈశివలింగానికి పూజా పునస్కారాలు లేవు. ప్రస్తుతం శివలింగం వెలసిన కొండను ప్రవిత్ర ఇర్లు నిర్మించుకొన్నారు. ఈ కొండమీద వెలసివున్న శివలింగం మాదిరిది కంచి, కాళహస్తిలో కూడా లేదట.

ప్రస్తుతం మేము కొంతమంది కలిసి అక్కడ గుడిని నిర్మించడానికి పూనుకొన్నాము. ఆ విధంగా చేయడానికి భక్తులందరి సహాయం కావలసి వున్నది.

ప్రస్తుతం ఇంతవరకు ఈ కొండమీది కెక్కడానికి మెట్లు, ఒక ప్రక్క గోడ కట్టించాము. కొండ పై భాగాన బాల గుంటలు పూడ్చించి రాయికొట్టించి చదును చేశాము.

రావూరి హనుమయ్య,
మాదు రోదేశ్వరరావు,
యార్లగడ్డ కుమారస్వామి.
ఎదమట, విజయవాడ–6.

విజయవాడకు మంచి రోజులు?

ప్రస్తుతం విజయవాడలోని కొన్ని పేటలలో రోడ్ల విస్తరణ, నిర్మాణం, కొన్ని ముఖ్య ప్రదేశాలలో పన్ వే ట్రాఫిక్ ఏర్పాట్లు చూస్తూ వుంటే ఈ పట్టణానికి మంచి రోజులు వచ్చాయేమోనని అనిపిస్తున్నది.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ గిడ్డి పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి ఎంత వెనుకబడి వున్నా, కొన్

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

1-4-1970 నుండి పాసింజరు ఛార్జీలు మరియు ఇతర కోచింగ్ రేట్లలో సవరింపులు

1. ఎయిర్‌కండిషన్డ్ ఫస్టుక్లాసు, ఫస్టుక్లాసు, ఎయిర్‌కండిషన్డ్ చైర్ కార్స్, పాసింజరు ఛార్జీలు మరియు సెకండ్ క్లాసు ఛార్జీలు 1-4-1970 నుండి మార్పులు చేయబడుటకు వీలున్నది.

2. పాత స్టాకు టిక్కెట్లపైననే ఛార్జీల మార్పులు సిరాతో సవరించి ఉపయోగించవలసిందిగా స్టేషను మాస్టర్లకు ఆదేశాలు యివ్వబడ్డాయి.

3. ఎయిర్‌కండిషన్డ్ ఫస్టుక్లాసు, ఫస్టుక్లాసు, ఎయిర్‌కండిషన్డ్ చైర్ కార్, సెకండ్ క్లాసు మరియు ఎయిర్‌కండిషన్డ్ చైర్స్‌లకు, అడ్వాన్సు రిజర్వేషన్లకు సంబంధించి రిజర్వేషన్లు టిక్కెట్లు ముందుగా యివ్వబడును. అయితే 1-4-70 నుంచి సవరింపబడు రేట్లు ముందుగా టిక్కెట్లకు తీసుకొన్న ఛార్జీల మధ్య వున్న తేడా ప్రయాణము చేయుటానికి ముందు చెల్లింపవలసి వుంటుంది. వార్నింగ్ స్లిప్ కూడా రిజర్వేషన్‌తోపాటు జతపరచబడుతుంది. అడ్వాన్సు రిజర్వేషన్ సౌకర్యములు పునఃప్రారంభించుకొనే ప్రయాణీకులు పై విషయములు గమనించి ప్రయాణపు తేదీ రోజుగాని లేదా సవరింప దిన రైలు ఛార్జీల పబ్లిక్ కోసమని త్వరలో ప్రకటించు నోటిఫికేషన్ విడుదలైన విమ్మటగాని లేదా ఛార్జీ చెల్లించి, అదనపు ఛార్జీరసీదు సేవను మాష్టరు/హెడ్ టికెట్ కలెక్టరు / టి.టి.ఇ.ల నుండి ప్రయాణము చేయుటోయేముందు పొందవలయును.

4. ఛార్జీలలోపున్న తేడాను చెల్లింపకుండా ప్రయాణముచేసిన రైల్వే రూల్సు ప్రకారము ప్రయాణీకులు పెనాల్టీ చెల్లించుటకు బాధ్యులగుదురు. ఈ విషయములో అసౌకర్యములు కలుగకుండా రైల్వే కార్యనిర్వహణతో సహకరించవలసిందిగా ప్రయాణీకులను కోరడమైనది.

జనరల్ మేనేజరు
సికింద్రాబాద్.

PUB 458/69.

పామర్రు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా పామర్రు గ్రామ పంచాయతీలో యీ దిగువ నుదహరించిన సామానులు సప్లయి చేయుటకు ది. 21-3-1970 తేదీ శనివారం సాయంత్రం గం. 4-00ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిదగ్గిర లేక వారిచే అధికార మీయబడిన వారిచే గాని పామర్రు పంచాయతీ ఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము గం. 4-30 నిలకు తెరువబడును. టెండరుతోపాటు అందుకు నిర్ణయించిన ధరావతు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. షరతులు, వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవలెను.

వ. నెం.	వివరములు	చెల్లింపవలసిన ధరావతు
1.	వాటరు సప్లయి విడి సామానులు	రు. 10/-
2.	2 చక్రముల డ్రైలరుకు 7.50×16×8 Ply: 7.50×16×10 Ply టయిర్లు సప్లయి చేయుటకు (రేట్లు విడివిడిగా తెలుపవలెను,	„ 10/-
3.	గాంధి మందిరంకు ఎర్రనెలటు రంగులు వేయుట	„ 10/-

(సం) యం. సుబ్రహ్మణ్యం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ

కృష్ణా, గోదావరి డ్రైనేజి స్కీము

టెండరు ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు రిజిష్టరు చేయబడిన క్లాసు I, II మరియు III కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిచెందిన కంట్రాక్టుచేయు ఎరముబనుండి సీలు చేయబడిన పేటవేరు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు శాఖ, స్పెషలు డ్రైనేజి సర్కిలు, విజయవాడ వారిచే విజయవాడలోనున్న వారి కార్యాలయములో 31-3-70 తేదీ సాయంత్రము 3-30 గంటల వరకు తీసికొనబడును. మరియు అదే రోజున సాయంత్రము 4-00 గంటలకు సరచు సూపరింటెండింగు ఇంజనీరువారిచే తెరువబడును.

పని వివరము	ప్రథమ ధరావతు సొమ్ము రు.	అగ్రిమెంటు ఫారము	పనిపూర్తి చేయు కాల పరిమితి	టెండరు ప్రతుల ధర అమ్మకపు పన్నుతోసహా రు. పై.
ఏనుగుల కోడు ముడుగు కాల్వను. మోరేవి సర్‌ప్లస్ విడుదు దగ్గర గుండేరు ముడుగు కాల్వలో కలుపుటకు. ముడుగు కాలువను త్రవ్వుట. (విజయవాడ తాలూకాకృష్ణాజిల్లాలో)	19 000/-	కె 2	—	10-30

2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తు తీసికొనుటకు చివరి తేదీ 28-3-70.

3. టెండరు ఫారములు అమ్మకమునకు పబ్లిక్ వర్క్సు శాఖ స్పెషల్ డ్రైనేజి సర్కిలు విజయవాడ సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో 20-3-70 నుండి 30-3-70 వరకు గల పనిచేయు రోజులలో ఉదయము 11-00 గంటల నుండి సాయంత్రము 4-00 గంటల వరకు లభించును.

4. టెండరు ఫారముల ఖరీదు ట్రెజరీలో పి. డబ్లు iii అదర్ రెమిటెన్స్ అను పద్దు క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ డ్రైనేజి డివిజన్, విజయవాడ వారి ఖాతాకు జమకట్టి, టెండరు ఫారములకు పంపు దరఖాస్తుతో ఈ చలానా జతపర్చవలెను. టెండరు ఫారములను పోస్టు ద్వారా పంపగోరువారు టెండరు ఫారముల ధరతో అదనముగా రు. 2-25లు ట్రబుల్‌కో కట్టవలయును. పోస్టు ద్వారా పంపబడిన టెండరు ఫారములు కోల్పోయినను లేదా ఆలస్యముగా అందినను సూపరింటెండింగు ఇంజనీరు వారు బాధ్యులు కారు.

5 సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు యే ఒక్క టెండరైనను లేదా మొత్తము టెండర్లనైననూ యే కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

(సం) ఎం. ఎల్. స్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు.
పబ్లిక్ వర్క్సు శాఖ. స్పెషల్ డ్రైనేజి సర్కిలు.
విజయవాడ-2.

కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామ పంచాయితీ

వేలము మరియు టెండరు నోటీసు

ది 24-3-70 సాయంత్రం 2-00 గంటలకు కంచికచర్ల పంచాయితీ ఆఫీసులో యీ క్రింద సంతకము చేసినవారి వల్ల దిగువ నుదహరించిన అయిటములు బహిరంగముగా వేలము వేయబడునని యు అదేరోజు అనగా ది 24-3-70 సాయంత్రం 4-00ల వరకు దిగువ నుదహరించిన వనులకు సీల్డు టెండర్లు స్వీకరించి, హాజరైన టెండరుదార్ల సమక్షములో అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు సదరు టెండర్లు తెరువబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వేలములకు ఆయా అయిటములకు ఎదురుగా చూపిన డిపాజిట్లున్నూ, టెండర్లకు ఎస్టిమేటు మొత్తములో 5% డిపాజిటు చెల్లింపవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వేలంపాట వివరము	చెల్లింపవలసిన డిపాజిట్
1. 1970-71 సంవత్సరమునకు మార్కెటు రుసుములు వసూలుచేసుకొనే హక్కు.	రు. 50-00
2. 1970-71 సంవత్సరమునకు పంది పెంట పాట	రు. 50-00
3. 1969-70 సంవత్సరము కంపోస్టు పాట	రు. 50-00
4. చేపల పాట	రు. 25-00

టెండరు

పనుల వివరము	ఎస్టిమేట్ల సంఖ్య	మొత్తము
1. రోడ్లకు మెటలు వేయు పనులు	6	రు. 18,200-00
2. రోడ్లకు గ్రావెలు వేయుపనులు	13	రు. 20,400-00
3. కల్వర్టులు కట్టు పనులు	3	రు. 5,200-00
4. పెదవాగు నుంచి పందులవాగు వరకు మట్టిరోడ్డు వేయుట	1	రు. 4,000-00
5. 1970-71 సంవత్సరమునకు బలిష్టమైన ఎద్దును దాటుగబద్ధతిపై సప్లయిచేయుట	డిపాజిటు	రు. 30-00

షరా: టెండర్లు సెరసెంటేజి పద్ధతిపై దాఖలు చేయవలెను. పనులన్నియు జూన్ 30 వ తేదీలోపు పూర్తిచేయవలెను.

(సం) కొత్త జయదేవవర్మ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ది 9-3-70

జిల్లా పరిషత్ - కృష్ణా

కృష్ణా జిల్లా పరిషత్తు అధికార ప్రాంతములోని జిల్లా స్థాయిలో గల ఉద్యోగులకున్నూ, మరియు కృష్ణా జిల్లాలోని అనేక పంచాయతీ సమితులందున్నూ గల యీ క్రింద వివరించిన ఉద్యోగములలో పనిచేయుటకు అర్హతలు గలవారి నుంచి ది 31-3-70వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి అర్హులుగా భావించబడిన అభ్యర్థులు పిలువబడినపుడు తమ స్వంత ఖర్చులపైన కృష్ణా జిల్లా పరిషత్తు ఆఫీసునకుగాని మరియే యితరచోట గాని డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటి ముందు యింటర్వ్యూకు హాజరగుటకై సిద్ధముగా నుండవలెను కృష్ణా జిల్లా పరిషత్ ఏర్పడినప్పటి నుండియు, టెంపరరీగా పని చేయుచున్న సిబ్బంది కూడా ఇంటర్వ్యూకు దరఖాస్తులు క్రమపద్ధతిలో నిబంధనల ప్రకారము పెట్టుకొనవలెను. సెలెక్షన్ కమిటీచే ఎన్నిక చేయబడనిమెడల వారు ఉద్యోగముల నుంచి తొలగింపబడెదరు. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నిర్ణయింపబడిన శిక్షణను, నిర్ణయింపబడిన ప్రదేశములో పొందవలసియుండును

దరఖాస్తులు సాదా కాగితముపైన వారి స్వదస్తూరితో యీ క్రింద తెలుపబడిన వివరములు కలిగి యుండవలెను.

ఉద్యోగమునకు దరఖాస్తు

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు. (పెద్ద అక్షరములలో)
2. తండ్రి పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన తేదీ, స్థలము.
6. విద్యార్హతలు.
   (ఎ) సాధారణ విద్యార్హతలు.
   (బి) వృత్తి లేక సాంకేతిక విద్యార్హతలు.
7. కులము (షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగలకు చెందియున్నచో వివరములు తెలుపవలెను.
8 గడచిన 5 సం.ల అభ్యర్థి ఒక ఏడాది కంటె అధికకాలము వున్న చిరునామా,
9. ఇదివరకు ఉద్యోగము చేసియున్న యెడల వివరములు.
10. అభ్యర్థి సంతకము.

దరఖాస్తులు "సెక్రటరీ, జిల్లా పరిషత్తు కృష్ణా, చిలకలపూడి పోస్టు వారికి పంపవలెను. దరఖాస్తు కవరుపైన "....." ఉద్యోగమునకు ఎన్నుకొనుటకు దరఖాస్తు అని వ్రాయవలయును. దరఖాస్తులతో సర్టిఫికేటులు యొక్క నకళ్ళు మాత్రమే గెజిటెడ్ ఆఫీసరు గారిచే ధృవపర్చబడినవి జతపర్చవలెను. విద్యార్హతలు, వయోపరిమితి, ఒక్కొక్క ఉద్యోగమునకు నిర్ణయింపబడిన షరతులు, నిబంధనలు, ఆయా ఉద్యోగములకు యెడరుగా వివరింపబడి యున్నవి.

ప్రతి దరఖాస్తుదారు రూ. 5/-లు (అయిదు రూపాయలు) రుసుము ప్రభుత్వ ఖజానాలో చెలాయించి నను లేక కృష్ణాజిల్లాలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాయందుగాని 'కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు' ఖాతాకు జమకట్టి చలానాను దరఖాస్తుతో జతపర్చి పంపవలెను. పోస్టల్ ఆర్డర్లుగాని, మనియార్డర్లుగాని అంగీకరింపబడవు. షెడ్యూల్డుకులములు, షెడ్యూల్డు కొండజాతులకు చెందిన దరఖాస్తుదారులు తమ ప్రాంతాలలోని తహశీలుదారు లేక డిప్యూటి తహశీలుదారు నుండి పొందిన క్యాస్టు సర్టిఫికేటును జతపర్చవలెను. పైన తెలిపిన విధముగా పూర్తి చేసి పంపిన దరఖాస్తులు గమనింపబడవు గవర్నమెంటు సంస్థలలోను, స్థానిక సంస్థలలోను, లేక యితర మేనేజిమెంటు సంస్థలలోను పనిచేయుచున్నవారు తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపుకొనవలెను. పంచాయతీ సమితి ఆఫీసులందు, జిల్లా పరిషత్ సంస్థలయందు తాత్కాలికముగా పనిచేయుచున్న అభ్యర్థులను తమ దరఖాస్తులను పైన పేర్కొనిన పద్ధతులలో తమ తమ ఆఫీసు అధికారుల ద్వారా సకాలంలో చేరునట్లు పంపవలెను.

వ. నెం.	ఉద్యోగం యొక్క పేరు	జీతం స్కేలు	వయస్సు పరిమితి 1-1-70 నాటికి	విద్యార్హతలు	ఖాళీల సంఖ్య
1.	ఇంగ్లీషుపైప్టులు	90 4-130-6-160	18, 30సం. మధ్య.	ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై వుండి మరియు టైపు రైటింగు హయ్యరుగ్రేడు ప్యాసై వుండవలెను.	10
2.	ఎల్. టి. ఉపాధ్యాయులు (లెక్కలు)	130-5-155-7½-200-10-250 మరియు మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు	18-35	బి. ఎ. (లెక్కలుమెయిన్) మరియు బి. డి గాని బి.ఇడి. గాని ఉత్తీర్ణులై వుండవలెను.	10
3.	—డిటో— (సైన్సు)	—డిటో—	—డిటో—	బి. ఎ. (సైన్సుమెయిన్) బి ఎస్‌సి. మరియు ఎల్ టి లేదా బి. ఇడి. బి. డి అనూ సబ్జెక్టులో	15
4.	—డిటో— (సోషల్)	—డిటో—	—డిటో—	బి ఎ. (హిస్టరీమెయిన్) లేదా ఎకనామిక్సుమెయిన్ మరియు ఎల్.టి, బి ఇడి లేదా బి.ట్రయిన్డు	10

10-3-70

(సం) పి. వి. సుబ్బయ్య,
కార్యదర్శి.

పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం

వివిధ పక్షాల భిన్న వైఖరులు

కలకత్తా, మార్చి 12— పశ్చిమ బెంగాల్ ఫ్రంట్ ప్రభుత్వం భవితవ్యంపై అర్. ఎస్. పి. నాయకులు మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీల నాయకులతో చర్చించి చర్చలు జరిపినట్టు రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ మఖిల్ పాల్ నిన్న ప్రకటించారు.

బంగ్లా కాంగ్రెసును మినహాయించి నూతనంగా మరొక ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని మార్క్సిస్టులు పునరుద్ఘాటించారు.

అజయ్ ముఖర్జీ

హోం మంత్రిత్వశాఖ బంగ్లా కాంగ్రెసుకు ఇచ్చినట్లయితే తన నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసి అని విలేకరులు శ్రీ అజయ్ ముఖర్జీ అడిగారు.

"ఆ రీతిలో ఆలోచించడం లేదు" అని ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ లక్ష్యం

శ్రీ వి. కె. కృష్ణమీనన్ అజయ్‌ముఖర్జీ, శ్రీ జ్యోతిబసు, శ్రీ బతిన్ చక్రవర్తి లతో చర్చలు జరిపారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి పరిశీలించి, పరిష్కారం ఏదైనా సార్థకమవుతుందేమో చూడాలనని కూడా ఆయన విలేకరులకు చెప్పారు.

ప్రస్తుతం వున్న యునైటెడ్ ఫ్రంట్ అధికారంలో కొనసాగే సావకాశం ఏమైనా వున్నదా? అని అడుగగా, "అవకాశాలు ఎప్పుడూ వుంటాయి" అని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ పోతే అటువంటి ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడడానికిగాని లేదా కొనసాగడానికిగాని అవకాశాలు చాలా తక్కువని శ్రీ కృష్ణమీనన్ తనతో అన్నట్టు శ్రీ బతిన్ చక్రవర్తి ప్రకటించారు.

శ్రీ చక్రవర్తి విలేకరులతో మాట్లాడుతూ, ఫ్రంట్ నిలబడే అవకాశాలే మీ తనకు కన్పించడంలేదని అన్నారు.

మార్క్సిస్టులు నెలకొల్పే ఎటువంటి ప్రత్యామ్నాయ ప్రభుత్వంలోను సోషలిస్టు యూనిటీ సెంటర్ వార్గానతోదని రాష్ట్ర శాఖ కార్యదర్శి నేటి రాత్రి ప్రకటించారు.

"మార్క్సిస్టులు ప్రోద్బలంతో బంగ్లా కాంగ్రెసును మినహాయించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ప్రయత్నంలో పాలుపంచుకొని తన అధికారాన్ని దుర్వినియోగం చేశారు" అని డాయింట్ కన్వీనర్ శ్రీ సుధీన్ కుమార్‌ను ఫ్రంట్ భాగస్వామ్య పార్టీ పార్టీ పి. ఎస్. పి. నిన్న విమర్శించింది

సుధీన్‌కుమార్ జోస్యం

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించబడినట్టు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నదని ఫ్రంట్ డాయింట్ కన్వీనర్ శ్రీ సుధీన్ కుమార్ అన్నారు.

మార్క్సిస్టుల సంసిద్ధత

పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు మార్క్సిస్టు పార్టీ తన సంసిద్ధతను ప్రకటించింది.

రాష్ట్ర కమిటీ మార్క్సిస్టు కార్యదర్శి పరేశ్‌కుమార్ ఇలా అన్నారు.

"ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందని మమ్మల్ను కోరితే అ పని చేస్తాము. ఎవరు ప్రతిఘటిస్తారో చూస్తాం"

అజయ్ ముఖర్జీ హామీ

"నా మంత్రివర్గ సహచరులకు" ఇచ్చిన హామీ ప్రకారం మార్చి 13 వ తేదీలోగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వను, అని శ్రీ అజయ్ ముఖర్జీ ప్రకటించారు.

"నామాటలకు కట్టుబడి వుంటాను" అని ఆయన వివరించారు.

టీచర్ల వేతనాలపై స్పీకర్‌కు వినతిపత్రం

ఉపాధ్యాయ సంఘం తరఫున అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకునికి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12— టీచర్ల తరఫున ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో స్పీకర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు.

ఈ మెమొరాండంపై రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామచంద్రారెడ్డి, తెలంగాణా ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. అయ్యర్ సంతకాలు చేశారు.

కడచిన వారం వేతనాలను సవరిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనపట్ల రాష్ట్రంలోని లక్ష 50వేలమంది టీచర్ల అసంతృప్తిని తెలియజేస్తున్నారని ఆ వినతి పత్రంలో వుంది.

సవరింపబడిన వేతనాలు రాష్ట్రస్థాయిలో జరిగిన సదస్సు సిఫారసులకుగాని పొరుగు రాష్ట్ర వేతనాలపగాని అనుగుణంగా లేవని కూడా అందులో వుంది.

కడచిన 23 సంవత్సరాల నుంచి సవరణలు జరిగాని తెలంగాణా ఉపాధ్యాయుల వేతనాలను కూడా విస్మరించారని ఆ మెమొరాండంలో పేర్కొనబడింది.

ఉపాధ్యాయులు సమర్పించిన వినతి పత్రాన్ని సభలో చర్చించి తీరాలని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

మెమొరాండంను ఎంపిక్కుల సంఘానికి స్పీకర్ పంపించారు.

రాజ్యసభలో ప్రతిపక్షం కాంగ్రెసు బలం

వచ్చే ఉపఎన్నికలలో తగ్గకపోవచ్చునట

ఆంధ్ర, మహారాష్ట్రాలలో ఇతర పార్టీలతో కలసి అభ్యర్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12—

రాజ్యసభలో ప్రతిపక్షం కాంగ్రెసు బలంలో మార్పు వుండదని భావిస్తున్నారు. రాజ్యసభకు త్వరలో జరగనున్న ఎన్నికలలో సభ్యత్వం కోల్పోయే 12 మంది ఎం. పి.లను తిరిగి నిలబెట్టక పోయినప్పటికి బలాబలాలలో మార్పు వుండదని ఆశిస్తున్నారు.

శ్రీ ఎస్. ఆర్. వాసవదాను గుజరాత్ నుంచి, శ్రీ టి. వి. ఆనందన్‌ను తమిళనాడు నుంచి నిలబెట్టాలని ప్రతిపక్షం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

మిస్ మణిబెన్ పటేల్ తిరిగి పోటీచేయడానికి అంగీకరించలేదని, ఆమె స్వచ్ఛందంగా ఈ నిర్ణయం గైకొన్నారని, ఆమె స్థానంలో మాజీ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షాను గుజరాత్ నుంచి నిలబెట్టాలని నిశ్చయించారు.

బీహార్‌లో చౌధరి మహమ్మద్‌ను అభ్యర్థిగా నిర్ణయించారు. రాజస్థాన్, ఒరిస్సాలలో అభ్యర్థులను నిలబెట్టట.

ఆంధ్ర

ఆంధ్ర, మహారాష్ట్రాలలో ఇతర పార్టీలతో సంప్రతించి రాజ్యసభకు అభ్యర్థిని నిర్ణయించాలని కూడా పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

మైసూరులో నలుగురు, యు. పి.లో ముగ్గురు అభ్యర్థులను నిలబెట్టాలని కూడా నిశ్చయించారు.

రాజస్థాన్ నుంచి ఎన్నికయిన శ్రీ సాదిక్ అలీ తిరిగి రాజ్యసభకు పోటీ చేయడానికి అంగీకరించలేదని తెలుస్తున్నది.

ఆయనను మైసూరు నుంచి పోటీ చేయమనేందుకు కోరారు. అయితే ఆయన అందుకు సమ్మతించలేదు.

రాజ్యసభనుంచి 12 మంది ప్రతిపక్ష కాంగ్రెసు ఎం. పి. ల పదవీకాలం ముగియగలదని. వారి ఎన్నికలలో 14 మంది ఎన్నిక కావచ్చునని అంటున్నారు.

మార్చి 19 వ తేదీన మునిసిపల్ వర్కర్సు 'కోర్కెల దినం'

విజయవాడ, మార్చి 12— మునిసిపల్ ఉద్యోగులు ఇంతవరకు జీతాలు పెంపుదల చేయనందుకు నిరసనగా ఈ నెల 19 వ తేదీన "కోర్కెల దినం" జరపాలని మునిసిపల్ ఉద్యోగుల కార్యవర్గ సంఘం నిర్ణయించింది.

మార్చి 21 వ తేదీనుంచి లక్ష్యసాధనకై సమ్మె జరపాలని ఇక్కడి ఈ నెల తొమ్మిదవ తేదీన శ్రీ జి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు.

ప్రస్తుత దశాబ్దంలో సమస్యలు

ధైర్యంతో ఎదుర్కొనాలని శ్రీ చవాన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 12 — శాంతియుత విధానాల ద్వారా సమాజంలో సాంఘిక, ఆర్థిక పరివర్తన తేవడానికి ఈ దశాబ్దంలో వచ్చే సవాళ్ళను ధైర్యంగాను కృతనిశ్చయంతోను ఎదుర్కొనాలని కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ అన్నారు.

తన 57 వ జన్మదినోత్సవం సందర్భంలో ఆయన పి. టి. ఐ. విలేకరికి ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో లా అన్నారు.

ఇండియాలో యుగయుగాలనుంచి పాతుకుపోయిన దారిద్ర్యాన్ని సోషలిజం ద్వారానే నిర్మూలింపవచ్చునని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నా దేశస్థుల బాధలు దారిద్ర్యం నుంచే సామ్యవాదంపట్ల నాకు విశ్వాసం జనించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల పరిస్థితులనుంచి. నేను అత్రాంతాలలో జన్మించాను. వారితో పెరిగాను.

"సామ్యవాద వ్యవస్థ మాత్రమే వారిని దారిద్ర్యం పిడికిలిలోంచి విముక్తిచేస్తుంది".

శ్రీ వై. బి. చవాన్ 57 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 12— కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు తన 57వ జన్మదినోత్సవం జరుపుకున్నారు

కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, విద్యార్థుల సమేతంగా పెద్దమంది ప్రజలు నేటి ఉదయం శ్రీ చవాన్‌ను ఆయన గృహంలో కలుసుకొని, తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ హోం మంత్రి శ్రీ చవాన్‌కు అభినందన సందేశం పంపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి టెలిఫోన్ ద్వారా శ్రీ చవాన్‌కు తన శుభాకాంక్షలు అందజేశారు.

రొడీషియాతో సంబంధాలు

తెగతెంపులు చేసుకొనాలని ఆఫ్రికన్ దేశాల అభ్యర్థన

న్యూయార్క్, మార్చి 12—రొడీషియాతో అన్ని సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని సమితిలోని ఆఫ్రికన్ దేశాలు కోరాయి.

భద్రతా సంఘం ఈ మేరకు ఆదేశం యివ్వాలని వారు సూచించారు.

దక్షిణ ఆఫ్రికా, పోర్చుగీస్ దేశాలతోపాటుగా రొడీషియాకు అందకుండా చేయాలని ఆఫ్రికన్ దేశాలు కోరాయి.

రొడీషియాలో ఫ్రెంచి దౌత్యకార్యాలయం మూసివేత

పారిస్, మార్చి 12— రొడీషియాలోని తమ కాన్సులేట్ కార్యాలయాన్ని మూసివేయాలని ఫ్రాన్స్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

స్విట్జర్లాండ్, బెల్జియం కూడా పునరాలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

రొడీషియాలో మరికొన్ని దౌత్య కార్యాలయాలు మూసివేత

హేగ్, మార్చి 12— రొడీషియాలోని తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేయాలని డచ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇటాలియన్ ప్రభుత్వం కూడ ఇట్టి నిర్ణయం చేసినట్టు తెలుస్తున్నది.

పాథెట్ లావోతో సంప్రతింపులు

లావోస్ ప్రభుత్వం సుముఖత

వియంటియన్, మార్చి 12— లావోస్‌లో యుద్ధం అంతమొందించడానికి పాథెట్ లావో చేసిన ప్రతిపాదనపట్ల రాచరికపు లావోస్ ప్రభుత్వం సానుకూలత వ్యక్తపరచింది.

విదేశ సహాయంలో యుద్ధం కొనసాగించుటకు కంటె పాథెట్ లావో ప్రతినిధులతో సంప్రతింపులు జరపడం సముచితంగా వుండగలదని మంత్రివర్గం భావించింది.

బ్రెజిల్‌లోని జపాన్ కాన్సుల్ అపహరణ

సావోపాలో, మార్చి 12— జపాన్ కాన్సుల్‌ను నలుగురు అపహరించినట్టు తెలియవచ్చింది.

కాన్సుల్ డ్రైవర్‌ను పోలీసులు విచారిస్తున్నారు.

జపాన్ కాన్సుల్ కార్యాలయం ముందు ఒక బ్రెజిలియన్ డ్రైవర్‌తో మాట్లాడుతున్నప్పుడు ఆయనను అపహరించారు.

రెండు కార్లు వచ్చి దారికి అడ్డంగా నిలిచాయని. నిలుగురు ఆ కార్లు నుంచి వచ్చి జపాన్ కాన్సుల్ శ్రీ దగుచిని బలవంతంగా కారులోకి ఎక్కించారని తెలుస్తున్నది.

బ్యాంకర్‌నుకూడా అపహరించినదీ లేనిదీ వెంటనే తెలియరాలేదు.

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు
మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది



వరి నాట్లకు ముందు
మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా + అమ్మోనియం ఫాస్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతన్నూ, 6 వారాల తర్వాతన్నూ మొత్తం 35-40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు. అత్యధిక దిగుబడి వచ్చును.



దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15 % పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు
ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్
పోస్ట్ బాక్సు నెం 1533 సికింద్రాబాదు

ఢిల్లీలో ప్రధానితో అజయ్ ముఖర్జీ చర్చలు

ఇప్పటివరకు బెంగాల్ పరిస్థితిలో ఎట్టి మార్పు రాలేదని శ్రీ సుశీల్ ధారా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12—

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో విడివిడిగా సమావేశమై, మార్చి 16వ తేదీలోగా రాజీనామా చేయడానికి తాను నిశ్చయించుకున్న దృష్ట్యా తమ రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని గురించి చర్చించారు.

బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌ధారా కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

శ్రీ సుశీల్‌ధారా తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు పరిస్థితిలో ఏమీ మార్పులేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిష్క్రమించాలన్న తమ పార్టీ నిర్ణయానికే తాము బద్ధులమై వున్నామని చెప్పారు.

శ్రీ ముఖర్జీ నేటి ఉదయం కలకత్తానుంచి ఇక్కడకి వచ్చారు. ఆయన ప్రధానితో దాదాపు నలభై నిమిషాలసేపు చర్చించారు.

శ్రీ ముఖర్జీ నేటి సాయంత్రంలోగా కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్‌ను కూడా కలుసుకుంటారు. ఆయన రేపు తిరిగి కలకత్తా వెళతారు.

ప్రధానితో శ్రీ అజయ్ ముఖర్జీ తిరిగి సమావేశం ఖరీపే అవకాశం కలదని శ్రీ ధారా సూచించారు.

నేటి ఉదయం ప్రధానితో బెంగాల్ ముఖ్యమంత్రి ఖరీపిన చర్చల ఫలితాలగురించి అడిగిన ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి శ్రీ ధారా నిరాకరించారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేటి ఉదయం విమానాశ్రయంలో శ్రీ ముఖర్జీని కలుసుకున్నారు.

శ్రీ గుప్తా నేటి సాయంత్రం కలకత్తా వెడుతున్నారు.

ఎల్చిమ బెంగాల్‌లో నానాటికి పెరుగుతున్న అరాజకత్వాన్ని ఎదుర్కొనడానికి తన మంత్రివర్గం రాజీనామా తర్వాత రాష్ట్రపతి పరిపాలనను విధించడం తప్ప మారాంతరం లేదన్న అభిప్రాయాన్ని శ్రీ అజయ్‌ముఖర్జీ వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

మార్చి 16 వ తేదీన రాజీనామా చేయాలన్న తన నిర్ణయంలో మార్పు వుండబోదని అయితే, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కాపాడడానికి కొత్త ప్రతిపాదనలు ఏవైనా చేస్తే వాటిని పరిశీలించడానికి తాను వ్యతిరేకించకపోవచ్చని శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

శ్రీ ముఖర్జీ ఆలిండియా రేడియో విలేకరితో మాట్లాడుతూ తమ రాష్ట్రంలో అరాజకత్వం నానాటికీ పెరగడం వల్ల ప్రజల విశ్వాసం సడలి పోయినదని, భద్రతా రాహిత్య భావం అలముకున్నదని చెప్పారు.

రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12— వచ్చేరాజ్యసభ ఎన్నికలలో అభ్యర్థులు కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య, శ్రీ వై. ఆదినారాయణరెడ్డి, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, అదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. నారాయణరెడ్డిని ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ నేడు నిర్ణయించింది.

ఈ పేర్లను కేంద్ర పార్లమెంటరీబోర్డుకు సిఫారసు చేశారు.

రేపటినుంచి 17వ తేదీ వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చు.

పాకిస్తాన్‌చే చంద్రనాథ్‌కొండ అపవిత్రం

ఇండియా నిరసన

న్యూఢిల్లీ, మార్చి 12— చంద్రనాథ్ కొండను అపవిత్రంచేసినందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇండియా నిరసన తెలియజేసింది.

చంద్రనాథ్ కొండ ప్రముఖ హిందూ తీర్థయాత్రాస్థలం. అది తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్ జిల్లాలో వుంది.

పాకిస్తాన్ హైకమిషనర్‌కు నిన్న ఇక్కడి ఒక లేఖ అందజేశారు.

ర్యాలీ టూరిస్టు బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుదల

మరొక స్త్రీ మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అందోలీపేట, మార్చి 12— ర్యాలీ సమీపాన మొన్న జరిగిన టూరిస్టు బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య రెండుకు పెరిగింది. ఈ సందర్భంగా తీవ్రంగా గాయపడిన అయిదుగురిలో తిప్పబర్తల మునెమ్మ (జమ్మలమడుగు) కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించింది. ఎళ్ళ లక్ష్మి ఇంకా అపస్మారకస్థితిలోనే వున్నది. మిగతా ముగ్గురు, గాయాలు తగిలిన మరి 23 మంది కోలుకుంటున్నారు.

ఆస్పత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ. రహీమ్ తీవ్రకృషి జరుపుతున్నారు.

అఖిల భారత హోంగార్డుల సమావేశం

నవంబర్‌లో హైదరాబాద్‌లో

హైదరాబాద్, మార్చి 12— అఖిల భారత హోంగార్డుల, పౌర రక్షణ కార్యదళ సమావేశం ఈ ఏడాది నవంబర్‌లో హైదరాబాద్‌లో జరుగనున్నదని పౌర రక్షణ, హోంగార్డుల డిప్యూటీ డైరక్టర్ జనరల్ బ్రిగేడియర్ బిష్ట్ చెప్పారు.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

సిటీ సివిల్‌కోర్టు, హైదరాబాదు
4 వ అసిస్టెంట్ జడ్జి
O. S. నం 889/69
కావూరి శత్రుంజయ వాది
పి. రామకృష్ణరావు
తండ్రి శ్రీ మాధవరావుయు.—ప్రతివాది

పై నెంబరు దావా ప్రతివాది హాజరు నిమిత్తం ది. 17-3-70 తేదీకి వాయిదా అయివున్నది. ఆ రోజున ప్రతివాది హాజరు కానిచో, ప్రతివాదితో నిమిత్తం లేకుండా విచారణ జరుపబడును.

ఎ. పూర్ణచంద్రరావు,
వాదితరపు అడ్వకేటు.

లోకసభ రద్దు విషయంలో రాష్ట్రపతి అధికారాలు

న్యూఢిల్లీ, మార్చి 11 — మామూలు అయిదు సంవత్సరాల గడువులోపల లోకసభను రద్దుచేసేందుకు రాష్ట్రపతికిగల అధికారాలను కుదించడానికి రాజ్యాంగంలో అందుకు సంబంధించిన నిబంధనలను సవరించాలని ప్రభుత్వం భావించడంలేదని, హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో వ్రాతమూలంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ప్రధానితో శ్రీ కరియప్ప భేటీ

న్యూఢిల్లీ, మార్చి 11— భారత మాజీ సైన్యాధిపతి జనరల్ కరియప్ప నేడిక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, హోం మంత్రి శ్రీ చవాన్‌లతో వేర్వేరుగా సమావేశమైనారు.

శ్రీ కరియప్ప లోకసభ స్పీకర్ శ్రీ థిల్లాన్‌ను కూడా కలుసుకొన్నారు.

రాజ్యాంగాన్ని గురించి, సైనిక ఏరిపాలనకు సంబంధించి ధన్‌బాద్‌లో తాను యిచ్చిన ప్రకటనపై శ్రీ కరియప్ప ఈ సమావేశంలో వివరించారని తెలుస్తున్నది.

శ్రీ కరియప్ప ప్రకటనపై వివాదం చెలరేగడం, ఆ ప్రకటనను ఖండిస్తూ హోం మంత్రి ప్రకటించడం పాఠకులకు తెలిసినదే.

శ్రీమతి ఇందిరా గాంధి చవాన్, థిల్లాన్‌లతో సమావేశానంతరం శ్రీకరియప్ప విలేకరులతో మాట్లాడుతూ, ఇది "టీ కప్పులో దురదృష్టవశాత్తు చెలరేగిన తుపాను" అన్నారు.

"సమితుల అధ్యక్ష పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలి"

పంచాయతీరాజ్, మున్సిపల్ పద్దులపై రెండవ రోజు అసెంబ్లీ చర్చలో శ్రీ వావిలాల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 12—

పంచాయతీ సమితి అధ్యక్షులను ప్రజలు నేరుగా ఎన్నుకొనే పద్ధతిని పునరుద్ధరించాలని శాసనసభలో శ్రీ వావిలాల కోరారు.

పంచాయతీరాజ్, మునిసిపల్ పద్దులపై రెండవ రోజు కొనసాగిన చర్చలో ఆయన నేడు వాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆశయంతో పంచాయతీ రాజ్ వ్యవస్థను స్థాపించారని కాని పంచాయతీ వ్యవస్థను వికేంద్రీకరణ జరిగింది కాని అధికారం మాత్రం కేంద్రీకరించబడిందని. సెక్రటేరియెట్‌లో అధికారమంతా పునీభవించి వుందని శ్రీ వావిలాల అన్నారు.

పంచాయతీరాజ్ వల్ల సమాజాభివృద్ధి జరుగకపోగా అవినీతి మాత్రం పెరిగాయిందని అన్నారు.

మొత్తంమీద సరిగా తిమ్మారెడ్డిగారు పంచాయతీ రాజ్ అధ్యక్షులకు ప్రత్యక్ష ఎన్నికలు రద్దు చేశారు. వి. బి. రాజుగారేమో పరిషత్తులకు, పంచాయతీలకు ఒక లంకె ఏర్పాటు చేశారు. దీనితో ప్రజాస్వామ్యం దాగా దెబ్బతిన్నదన్న శ్రీ వావిలాల అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రత్యక్ష ఎన్నికలను జరపాలని, మధ్య వున్న లంకెలను విడగొట్టాలని అన్నారు.

పంచాయతీలు వాటిపై సమితులు, సమితులపై పరిషత్తులు, వాటిపై ప్రభుత్వ సహాయంపై ఆధారపడుతున్నాయి. జమీందారీలు, జాగీరులు రద్దు అయినాయి. కాని పంచాయతీరాజ్ వ్యవస్థలో కొత్తరకంజాగీర్దారులు జమీందారులు, మధ్యరకం దిశారులు తయారయ్యారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితి అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల తొలగింపు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువులు హైకోర్టుచే సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12—మార్చి 10వ తేదీ ఒకరోజు సమ్మెలో పాల్గొన్నందుకు నలుగురు తాత్కాలిక ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులను నేడు రాష్ట్ర హైకోర్టు సస్పెండ్ చేసింది.

శ్రీ వై. వెంకటేశ్వరశర్మ, మరి ముగ్గురు కలసి నేడు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు ఈ ఉత్తరువులు జారీచేశారు.

ఒకరోజు జరిగిన సమ్మెలో పాల్గొన్నందుకు తాత్కాలిక ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఉత్తరువులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యను ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు తీవ్రంగా ఖండించారు. పరిస్థితిని గురించి చర్చించడానికి సంఘ కార్యవర్గం సమావేశం వచ్చే 14 వ తేదీన జరుగుతుంది. సమ్మెలో పాల్గొన్న అన్ని సర్వీసుల ప్రతినిధుల సంయుక్త సమావేశం 15 వ తేదీన జరుగుతుంది. తాజా పరిస్థితిని గురించి ఆ సమావేశంలో సమీక్షిస్తారు.

సర్వీసులలోనుంచి తొలగిస్తూ నగరంలో సుమారు 150 మందికి. జిల్లాలలో దాదాపు 700 మంది ఉద్యోగులకు నోటీసులు జారీ చేసినట్టు సంఘం కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

రేపటిలోగా ఉద్యోగుల తొలగింపు ఉత్తరువులను ఉపసంహరించుకోవాలని శ్రీరాములు ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తిచేశారు. ఈ విధమైన కక్షసాధింపుచర్య అవకపోతే, ఉద్యోగుల సంఘాలు ఆందోళనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీలో యమునా నది కలుషిత జలాలు

కామెర్ల వ్యాధి వ్యాప్తి ప్రమాదం పట్ల లోకసభలో అన్నిపక్షాల సభ్యుల ఆందోళన

ఆరోగ్య మంత్రి రాజీనామా యివ్వాలని, న్యాయ విచారణ జరపాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 11—

ఢిల్లీలో యమునా నది జలాలు కలుషితం అయినందున రాజధానిలో పెద్దపెటున కామెర్లవ్యాధి వ్యాపించే ప్రమాదం దాపురించిందని నేడు లోకసభలో అన్ని పక్షాలకు సంబంధించిన సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. సగర పరిస్థితిపై న్యాయ విచారణ జరపాలని కోరారు.

ఆరోగ్య మంత్రి రాజీనామా ఇవ్వాలని కొందరు సభ్యులు కోరారు.

సభ్యులు శ్రీ ఓంకార్ భోరా, సీతారామ్ కేసరి (అధికార ఏక కాంగ్రెస్), యస్వంత్ సింగ్ కుష్వా (ఇండి), కె.ఎల్. గుప్తా (జన.), డాక్టర్ సుశీల నాయర్ (ప్రతిపక్ష కాంగ్రెస్) ప్రవేశపెట్టిన "కాల్ - అటెన్షన్" నోటీసులపై సభవారు చర్చ జరిపారు.

ఈ సందర్భంగా ఆరోగ్య మంత్రి శ్రీ బి.ఎస్.మూర్తి సమాధాన మిస్తూ, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా జాగ్రత్తగా జరిగేటట్టు అన్ని చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

యమునా నదీజలాలలో చేపలు చచ్చిపోవడం ప్రత్యేకించి జలాలు కలుషితమైనందున కాదని నీటిలో ప్రాణవాయువు లేనందువల్లనేనని మంత్రి చెప్పారు.

రాజధాని నగర జలాలు కలుషితమైన సమస్యపై పూర్తివివరణ జరిపి, ఒకవేళ అందుకు బాధ్యులెవరైనా వుంటే, అవినయం కూడా బహిర్గతం చేయడానికి ఒక ఉన్నతాధికార కమిటీని నియమించాలని ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించినదని మంత్రి తెలిపారు.

నదీ జలాలు కలుషితమైనందుకు మంత్రి తీవ్ర ఆందోళనను వ్యక్తంచేశారు. అయితే న్యాయ విచారణ జరపాలన్న సూచనను ఆయన నిరాకరించారు.

పార్లమెంటు విశేషాలు

46 మంది శాస్త్రవేత్తల రాజీనామా

పరిశోధనా సంస్థ తీరు తెన్నులపై సర్కార్ కమిటీ నియామకం అనంతరం

న్యూఢిల్లీ, మార్చి 11—

భారత శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంస్థ పని విధానంపై 1969 జూన్‌లో సర్కార్ కమిటీని ప్రభుత్వం నియమించిన తరువాత సంస్థ నుంచి 46 మంది శాస్త్రవేత్తలు రాజీనామా చేశారని విద్యాశాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడు రాజ్యసభలో వెల్లడించారు.

సర్కార్ కమిటీ విచారణజరుపుతున్నదృష్ట్యా ముగ్గురు శాస్త్రవేత్తల విషయంలో వారితో లోగడ కుదుర్చుకున్న కాంట్రాక్టులను పునరుద్ధరించలేదని మంత్రి చెప్పారు, ఈ ముగురు శాస్త్రవేత్తలు డాక్టరు పార్థియా డాక్టర్‌మర్జిత్‌సింగ్ (పిలానీ) డాక్టర్ కురేషీ (హైదరాబాద్).

జాతీయ సమైక్యతను పెంపొందించే ఉద్దేశంతో వివిధరాష్ట్రాలలో ఉపయోగిస్తున్న పాఠ్యగ్రంథాలను విద్యాపరిశోధన, శిక్షణ జాతీయ సమితికి చెందిన పాఠ్యపుస్తకాల శాఖ ఎరిపిస్తోందని విద్యామంత్రి శ్రీ వి.కె. ఆర్. వి. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

మత సామరస్యాన్ని చెదరగొట్టే అంశాలు కొన్నిచోట్ల పాఠ్య పుస్తకాలలో వున్నాయన్న సభ్యుల ఫిర్యాదుపై మంత్రి ఈ ప్రకటన చేశారు, పరిశీలనానంతరం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తామని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లాతో పాక్ హైకమిషనర్ భేటి

ఇటీవల ఢిల్లీలో శ్రీషేక్ అబ్దుల్లాతోపాకిస్తాన్ హైకమిషనర్ సమావేశమైన వార్త నిజమేనని విదేశంగ శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు లోకసభలో చెప్పారు. అబ్దుల్లా ఆరోగ్యం గురించి తెలుసుకొనేందుకే కమిషనర్ వెళ్ళారని అన్నారు.

శ్రీ కరియప్ప భావాలు

"మన దేశానికి కనీసం అయిదు సంవత్సరాల పాటైనా సైనిక ఏరిపాలన కావా"లని చెప్పిన మాజీ సైన్యాధిపతి శ్రీ కరియప్ప అభిప్రాయాలు కొన్ని పత్రికలలో రెండు వ్యాసాలలో వ్యక్తమైనాయని, అవి కేవలం రచయిత వ్యక్తిగత భావాలేనని హోం మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

మురుగునీటి సమస్యపై బృహత్ పథకం

కావేరి డెల్టాలో మురుగునీటి సమస్య పరిష్కారానికై తమిళనాడు ప్రభుత్వం ఒక బృహత్ పథకాన్ని రూపొందించినదని, అది ఇప్పుడు కేంద్ర ఇరిగేషన్ శాఖ సాంకేతిక అనుమతికై పరిశీలనలో వుందని మంత్రి శ్రీ కె.ఎల్. రావు నేడు లోకసభలో చెప్పారు.

అక్షరాస్యత పెరుగుదల

1961వ సంవత్సరం నుంచి దేశంలో అక్షరాస్యత 9 శాతం పెరిగినట్టు మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు లోకసభలో వెల్లడించారు.

ఇరిగేషన్ కమిషన్

రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన ప్రశ్నలకు వాటినుంచి సమాధానాలు రావడం ఆలస్యమయినందున ఇరిగేషన్ కమిషన్ నివేదికను సమర్పించలేక పోతోందని మంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడు లోకసభలో తెలిపారు.

హైదరాబాద్ జిల్లాలో తెలంగాణా సదస్సు

ఈ నెల 17 వ తేదీన ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12— హైదరాబాద్ జిల్లాలలోని పంపాపేటలో మార్చి 27వ తేదీ సాయంత్రం అరు గంటలకు ప్రత్యేక తెలంగాణా సదస్సు ఏర్పాటు చేశారు.

శాసనసభ్యుడు శ్రీ మణిక్‌రావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి, శ్రీ ఇ. వి. ఎర్మినాథన్, శ్రీమతి జె. ఈశ్వరీబాయి, శ్రీమతి శాంతాబాయి, శ్రీ ఎం. టి. అన్సారి ప్రసంగిస్తారు.

జంటనగరాలలో ప్రశాంతి

ప్రజాసమితి సత్యాగ్రహం జరపలేదని పోలీసు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12— జంటనగరాలలో తెలంగాణా ప్రజాసమితి నేడు సత్యాగ్రహం జరపలేదని. పోలీసు ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అయినప్పటికీ, చార్మినార్ వద్ద, రోడ్డుకు అడ్డంకులు కల్పించి. నినాదాలు చేస్తున్న ఆరుగురు బాలురని పోలీసులు తరిమివేశారు.

అబిడ్స్ వద్ద రాళ్ళు రువ్విన సంఘటన ఒకటి మినహా, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినట్టు వార్తలందలేదు.

మేడ్చల్—బొలారం మధ్య విద్యార్థులచే రైలుకు ఆటంకం

హైదరాబాద్, మార్చి 12—మేడ్చల్—వలిక్‌నామా మధ్యనడిచే స్థానిక రైలును నేటిఉదయం కొందరు విద్యార్థులు మేడ్చల్—బొలారంల మధ్య గొలుసులాగి రైలును పలుమార్లు ఆపినట్లు దక్షిణ కేంద్ర రైల్వే అధికారులు తెలియజేశారు.

గార్డు విద్యార్థులను మందలించబోగా, అతనిని బెదిరించినట్టు అధికారులు తెలిపారు.

(1 వ పేజీ తరువాయి)

తన ఎరుకలేకుండా పోస్టు చేశారని శ్రీ అజయ్ ముఖర్జీ శ్రీ శంభుఘోష్‌కు లెటరాట.

దానిపై శ్రీబెనర్జీ మాట్లాడుతూ, శ్రీ సిద్ధార్థ శంకర్ రే కాంగ్రెస్ నాయకుడిని, అందుచేత ఐక్యసంఘటనలో ఏమి జరుగుతోందన్న విషయమై ఆయన తలనొప్పి తెప్పించుకోరాదని అన్నారు.

ఇది ఇలా వుండగా ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు తాను మార్క్సిస్టు మంత్రివర్గ సభ్యులతోను, ఇతర పార్టీల మంత్రులతోను నేడు చర్చలు జరిపారు.

వియత్నాం ఆఫీసులు ధ్వంసం

కాంబోడియన్ యువకులచే

నామ్‌పెన్, కంబోడియా, మార్చి 11— తమ దేశంలోకి కమ్యూనిస్టులు చొచ్చుకు విరసనగా వేలాది కంబోడియన్ యువకులు నేడు ఇక్కడ ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ దౌత్య కార్యాలయాలపై దాడిచేసి. ధ్వంసం చేశారు.

నగరం మధ్యలో వున్న జాతీయ స్వాతంత్ర్య స్తూపంవద్దకు నేటి ఉదయమే వేలాది యువకులు చేరారు. అక్కడి నుంచి వియత్కాంగ్ దౌత్య కార్యాలయం వద్దకు వెళ్ళి, బయటనున్న కార్లకు నిప్పుపెట్టారు. కార్యాలయంలోని పత్రాలను, ప్రచార సాధనాలను ధ్వంసంచేశారు. వియత్కాంగ్ ఏజెంట్లను చించివేశారు.

ఆ భవనంపై ఒక గంటసేపు దాడిచేసిన తరువాత - ఆ సమయంలో ఆ భవనంలో ఎవరు లేరని నమ్ముతున్నారు. - ఆ ప్రజా సమూహం ఉత్తర వియత్నాం దౌత్యకార్యాలయంపై దాడిచేసి, పెక్కుకార్లకు విప్పుంటించారు.

'పరాన్నభుక్కుగా మారిన ప్రభుత్వ రంగం'

సాధారణ బడ్జెట్‌పై లోకసభ చర్చలో జనసంఘ్ నాయకుడు శ్రీ మధోక్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11—

సాధారణ బడ్జెట్‌పై నేడు లోకసభలో తిరిగి చర్చ ప్రారంభమైన సందర్భంగా జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రభుత్వ రంగం పరాన్నభుక్కుగా తయారైనదని విమర్శించారు.

ఈ రోజున ప్రభుత్వ రంగం డబ్బు ఎవరి డబ్బూ కానట్టుగా వుందని, ఈ రంగం క్రింద పెట్టుబడిగా పెట్టిన 4,000 కోట్ల రూపాయలను గనుక ఒక బ్యాంకులో డిపాజిట్ చేసి వుంచినట్టయితే అది ఏడాదికి రు. 200 కోట్లు సంపాదించి వుండేదని శ్రీ మధోక్ చెప్పారు.

ప్రభుత్వరంగంలో పేరుకుపోయిన ఈ పరాన్నభుక్కును ఇక సహించరాదని ఆయన అన్నారు. ప్రతి ఏటా నష్టాలు తెచ్చిపెడుతున్న ప్రభుత్వరంగం పరిక్రమలను ప్రభుత్వం కొత్త కోణం నుంచి పరిశీలించాలని అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి బడ్జెట్ సోషలిజంతోగాని, సామాన్య మానవుడి ప్రయోజనంతోగాని సంబంధంలేని బడ్జెట్ అని శ్రీమతి సుచేతా కృపలానీ (ప్రతిపక్ష కాంగ్రెస్) అన్నారు.

కాగా, బలహీన వర్గాల ప్రజల కోర్కెలను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని అధికార పక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నరేంద్రజిత్ యాదవ్ అన్నారు.

పంచాయతీ రాజ్ విధానం వైఫల్యం

శాసన సభలో శ్రీ వి. బి. రాజు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— పంచాయతీ రాజ్య వ్యవస్థను ఎటిష్టం చేసేందుకు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శాఖలను జిల్లాపరిషత్‌ల, పంచాయతీ సమితుల అధీనంలో వుంచాలని శ్రీ వి. బి. రాజు (తె. యు. ఫ్రంట్) నేటి సాయంత్రం శాసన సభలో పంచాయతీ రాజ్, మునిసిపల్ ఎరియాలపల పద్దులపై జరిపిన చర్చను ప్రారంభిస్తూ సూచించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఎరిపాలన యంత్రాంగంలో పెద్ద మార్పు- పంచాయతీరాజ్ నిర్మాణమని. అయితే నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలు గత ఏడేళ్ళలో ఈ పంచాయతీరాజ్ ద్వారా సాధించలేకపోయామని, ఇది కూడా ప్రభుత్వ శాఖలలో ఒక శాఖగా మారి "రెడ్‌టేప్" పిడి కిళ్ళలో బిగుసుకు పోయిందని శ్రీ రాజు అన్నారు.

ఏ ఆశయం కోసం పంచాయతీరాజ్‌ను నిర్మించాం? శాస్త్రీయ పద్ధతిలో గ్రామాలకు ఎంతమేరకు తీసుకుపోయామో స్థూలంగా అంచనా వేస్తే చేయలేదని తేలుతుందన్నారు.

రాజధానిలో వున్న ఎరిపాలనా శాఖలను గ్రామాలకు తరలించాలి. పట్టణాలలో ఏమీ లేదు. జరుగవలసిన అభివృద్ధిఅంతా గ్రామాలలో జరగాలి. కాబట్టి ఇక్కడ నిబ్బందిని గ్రామాలకు తరలించాలని శ్రీ రాజు సూచించారు.

5 కోట్ల వరకు ఖర్చుఅయ్యే ఏతకాలను అమలుచేందుకు జిల్లా ఎరిషత్‌లకు అప్పగించాలని సూచించారు.

వ్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థలోని ప్రాతిపదికలో చాల మార్పులు తీసుకురావాలి. పంచాయతీరాజ్ ప్రాంతాలను విస్తరించాలని, మొత్తం రాష్ట్రం యూనిట్‌గా విభజించి యూనిట్ అడ్మినిస్ట్రేషన్ ఉండాలన్నారు.

ఏ ఆశయాలకొరకు జిల్లా అభివృద్ధి సంస్థలు నెలకొల్పామో, అవి నెరవేరలేదు కాబట్టి, వాటిని రద్దుచేయాలన్నారు.

జిల్లా పరిషత్, పంచాయతీ సమితి అధ్యక్షులను నేరుగా ఎన్నుకోవాలన్నారు.

హైదరాబాద్‌లో దోమల బాధ

హైదరాబాద్‌లో దోమల, నల్లుల బాధ నివారణకు, మూసీనదిలో నీటిని శుభ్రంగా ఉంచాలని. డ్రైనేజీ నీటిని నగరానికి దూరంగా తీసుకుపోయేటట్లు చూడాలన్నారు.

నగరంలో నది వెంబడి తోటలు పెంచాలన్నారు.

ఆక్సార్మీ పన్ను రద్దు చేశారు కాబట్టి, ఆదాయపు పన్నులో మరికొంత భాగాన్ని మునిసిపాలిటీలకు ఇవ్వాలన్నారు. విశాఖపట్నంలో వలె టౌన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు ఇక్కడి కూడా అమలుపరచాలన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. పాలవెల్లి మాట్లాడుతూ, శిక్షణ పొందని గ్రామసేవకులను తీసివేసి, శిక్షణపొంది నిరుద్యోగులుగా ఉన్న గ్రామ సేవకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.

పంచాయతీరాజ్ వల్ల అనుకున్నంత ముందుకు పోలేకపోయామన్నారు.

శ్రీ టి సి. రాజన్ ప్రసంగం

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ టి. సి. రాజన్ ప్రసంగిస్తూ, పంచాయతీరాజ్‌లో జరుగుతున్నంత దుబారా ఎక్కడా జరగడంలేదన్నారు. రాష్ట్రంలోని 29 వేల గ్రామాలలో ఎన్ని గ్రామాలకు నీటి సరఫరా చేయగలిగిందో ఆలోచించుకోవాలని, ఇందుకోసం ఇంతవరకు కేటాయించిన సొమ్ముల్లో ప్రతి గ్రామంలో ఒక మంచినీటి బావి ఉండవలసిందని అన్నారు.

సమితి, పరిషత్ అధ్యక్షులే కంట్రాక్టర్‌గా మారడంవల్ల, చిన్ననీటి పథకాలను చెరువుల మరమ్మతును సమక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.

ప్రాథమిక విద్య సమస్య

సమితుల నుంచి ప్రాథమిక విద్యను తీసివేసి, జిల్లా విద్యాశాఖాధికారి ఆధీనంలో ఉంచాలని. ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోతున్నదని అన్నారు.

అభివృద్ధి బోర్డులనుగాని, జిల్లా పరిషత్‌లనుకాని, ఏదో ఒకదాన్ని రద్దుచేయాలని, లేకపోతే, ద్వంద్వ విధానాలవల్ల అనవసరపు చిక్కులు ఏర్పడుతున్నాయని అన్నారు.

అభివృద్ధి బోర్డులలో ఎన్నోఅవకతవకలు జరుగుతున్నాయని హెచ్చరించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ చప్పిడి వెంగయ్య మాట్లాడుతూ, 1964 లో శాసన సభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నుకోబడకూడదని నిబంధనలు పెట్టినప్పటి నుంచి పంచాయతీరాజ్‌లో అవకతవకలు ఏర్పడ్డాయన్నారు.

సక్రమమైన పరిపాలన లేకపోవడమే కారణమన్నారు.

ప్రతి మంత్రి, తమ నియోజకవర్గంలోని మునిసిపాలిటీలో మూడు, నాలుగు రోజులు పర్యటించి, వాటి మంచి చెడులు పరిశీలించాలని సూచించారు.

కాంగ్రెస్ ఎక్స్ సభ్యుడు శ్రీ సీహెచ్. వెంకటరత్నం మాట్లాడుతూ, జిల్లా పరిషత్, పంచాయతీసమితి అధ్యక్షులకు ఇచ్చినట్లుగానే పంచాయతీబోర్డు అధ్యక్షులకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. దీనివల్ల, ధన దుర్వినియోగం జరగదని అన్నారు.

శ్రీ జి. శివయ్య

శ్రీ జి. శివయ్య మాట్లాడుతూ, చిన్ననీటి తరహా పథకాలను పంచాయతీ రాజ్‌కు ఇవ్వడం వల్ల జరుగవలసినంత అభివృద్ధి జరుగడం లేదని, అందువల్ల ఆ పథకాలను ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అన్నారు.

పంచాయతీ రాజ్‌కు కావలసినంత డబ

టీచర్లకు సవరించి ప్రకటించిన వేతనాలు

నాల అసంతృప్తికరంగా వున్నట్టు సర్వత్రా ఉపాధ్యాయుల నిరసన

("ఆంధ్రజ్యోతి" వతినిధి)

విజయవాడ, మార్చి12—పట్టణ జాతీయ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం శ్రీ టి. ఎన్. ఎస్. ప్రసాదరావు అధ్యక్షతన నిన్న డి కాశాని టీచర్సు గిల్డు హోంలో సమావేశమైనది.

ఉపాధ్యాయ ఐక్యకార్యాచరణకై జాతీయ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసినది.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి పరిశీలించిన ఉపాధ్యాయుల కొత్త వేతనాలు ఉపాధ్యాయ వర్గానికి అశనిపాతమై నిరాశ కల్పించినట్టు కలిగించినట్టు వీరు పేర్కొన్నారు.

గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో శ్రమతో నిరీక్షిస్తూవచ్చిన సెమినారు జీతాలు ఏకపక్షంగా పొరుగు రాష్ట్రాల ఉపాధ్యాయులు పొందుతున్న కనీస వేతన సౌకర్యాలైనా ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం విపరీత ధోరణి అవలంబిస్తూ ఈ సంఘంవారు తీర్మానించారు.

తమ సంస్థల తరపున సేమి వేరు వేరుగా ప్రకటనలు చేస్తూ ప్రభుత్వం ప్రకటించిన స్కేల్స్ పట్ల తమ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరచారు. ఏకగ్రీవంగా ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం భవనులు కల్పించే పెద్దలకు గుణపాఠం. ఉపాధ్యాయ ఉద్యమాలకు సవాలు వంటిదని కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్, ఎం. కొండయ్య, సిటీ ఎలిమెంటరీ టీచర్సు యూనియన్ సెక్రటరీ శ్రీ ఎం. రామమోహనరావు నేడొక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

టీచర్లకు, ఎస్. జి. టి. లకు తేడా చూపుతూ విభజించి పాలించే రాజనీతిని ప్రభుత్వం అక్షరాల పాటిస్తున్నదని, నిరవధికమైన సమ్మెతో ప్రారంభించి ఉద్యమాన్ని ఉధృతం చేసినప్పుడే సెమినార్ స్కేళ్ళను సాధించుకోగలమని ఉపాధ్యాయలోకానికి ప్రభుత్వ ప్రకటన హెచ్చరిక చేస్తున్నదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం వరంగల్లు జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ బి. వీరయ్య ఒక ప్రకటన చేస్తూ ఇటీవల పెంచిన ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్లు తీవ్ర అసంతృప్తిజనంగా, విద్య, టీచర్ల సేవల ప్రాముఖ్యాన్ని గుర్తించలేని రీతిగా వున్నాయని. కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన స్కేళ్ళ కంటె తక్కువైనవాటిని ఏ మాత్రం అంగీకరించబోమని. తమ న్యాయమైన కోర్కెను సాధించడానికి నిరవధిక కార్యక్రమాన్ని కొనసాగించగలమని అన్నారు.

కొండవావులూరు పొలాలలో స్త్రీ శవం

ఒక వ్యక్తి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఉయ్యూరు, మార్చి 12— కృష్ణా జిల్లా గన్నవరం శాఖా కొండపావులూరు పొలాలలో అయిదవ రోజున ఒక స్త్రీ శవాన్ని కనుగొన్నారు.

విజయవాడ తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. వి. కృష్ణారావు గన్నవరం ఎస్. ఐ. శ్రీ పి. వీరభద్రరావు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

ఎనికేపాడుకు చెందిన కొమరవల్లి వెంకటేశ్వరరావు, కొంత కాలంనుంచి గన్నవరం తాలూకా కేసరపల్లిలో వుంటున్నాడని, రెండవ రోజున కేసరపల్లినుంచి జుయువపురణవెంకమ్మ, వెంకటేశ్వరరావు కలసి కొండపావులూరు వెళ్ళి, అనాటిసాయంత్రం తిరిగి వస్తుండగా వెంకటేశ్వరరావు వెంకమ్మను హత్య చేశాడని పోలీసులు తీర్మానించారు.

శ్రీ వెంకటేశ్వరరావును ఆరవ రోజున రిమాండ్‌కు పంపామని సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. వి. కృష్ణారావు తెలియచేశారు.

హతురాలు రణవెంకమ్మపై చెందిన వస్తువులను ముద్దాయినుంచి స్వాధీనపరచుకున్నామని ఆయన అన్నారు.

భీమవరం టౌన్ హాల్ వారి సత్కారోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, మార్చి 12—స్థానిక హెచ్. హెచ్ టౌన్‌హాల్ వార్షికోత్సవం మొన్న శ్రీ వేగేశన వెంకటసోమరాజు అధ్యక్షతన జరిగినది.

స్థానిక డి. ఎస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా ఉపన్యసిస్తూ ప్రతిభ్యక్తి సహజీవనాన్ని అలవరచుకొనడానికి క్లబ్బులు అవసరమన్నారు.

ఉదయం నిర్వహించిన ఆటలు, క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి అమలాపురం సి. టి. ఓ. శ్రీ శ్రీరంగమూర్తి బహుమతులను పంచారు.

కొత్త కార్యవర్గానికి శ్రీ వేగేశన వెంకట సోమరాజు అధ్యక్షులు, శ్రీ గన్నవత్తుల గోవిందరాజు ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. రామలింగరాజు కార్యదర్శి, శ్రీ తటవర్తి వెంకన్నగుప్త కోశాధికారిగా ఎన్నికయారు.

శ్రీ బి. కనకరాజు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

బి. ఎ. పరీక్షా ఫలితాలు గూర్చి వైస్ ఛాన్సలర్‌కు వినతి పత్రం

హైదరాబాద్, మార్చి 12 — ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన బి. ఎ. బి. కాం. ఇవరి సంవత్సరం విద్యార్థుల కార్యావరణ సంఘం కన్వీనర్ శ్రీ హరిరావ్, కామర్స్ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గంధీర్ నిన్న తాత్కాలిక వైస్ ఛాన్సలర్‌ను కలుసుకొని, ఈ సంవత్సరం పరీక్ష ఫలితాలకు సంబంధించిన మోడరేషన్ గురించి అదు వాయింట్ల విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ వినతి పత్రాన్ని సానుభూతితో పరిశీలిస్తామని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ హామీ ఇచ్చారు.

టెండరు నోటీసు

21-3-1970 వ తేదీన సాయంత్రము 4-00 గం॥ వరకు వరిడ్డి కొనుగోలు తాలూకు టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారిచే తీసుకొనబడును. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

సి. రమాకాంతరెడ్డి,
ప్రిన్సిపాలు,
గ్రామ సేవకుల శిక్షణ కేంద్రము, బాపట్ల.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

కృష్ణాజిల్లా గన్నవరంలో నెలకొల్పబడిన ఐకన్ ఫ్యాక్టరీకి పోలిథీన్ సంచులు 1970-71 సంవత్సరానికి సరఫరా చేయుటకు తే. 27-3-1970 4-00 P.M. లోగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు 27-3-1970 5-00 గం॥లకు తెరవబడును.

టెండరు ఫారములు, తదితర వివరములు రు. 5-15 పై. మనియార్డరు ద్వారాగాని, స్వయంగాగాని చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారములు మార్చుటకు వీలు లేదు.

(సం) ఎస్ ఎస్. కృష్ణమూర్తి,
జనరల్ మేనేజరు,
ఐకన్ ఫ్యాక్టరీ, గన్నవరం.

హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్)
గాంధీగ్రామ్ - విశాఖపట్టణం
ఇండియా

అమ్మకమునకు

25 మెట్రిక్ టన్నుల (సుమారు) సెకండ్ హాండ్ వైర్‌రోప్ మరియు కటి పీసులు (ఎస్సర్టెడ్ సైజులు).

టెండరు డాక్యుమెంట్లు రు. 5/-(తిరిగి యివ్వబడనిది) హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, విశాఖపట్టణం-3 కు చెల్లించి, క్రాస్ చేయబడిన పోస్టలు ఆర్డరు ద్వారా చెల్లించి దిగువ సంతకమదారుని నుండి 25.3.1970 వరకు పొందవచ్చును.

సి.యస్ ఆర్ ఆంజనేయులు.
కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్.

అవసరమైతే నిరవధిక సమ్మె

గుంటూరు సభలో జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 11—నిన్న గుంటూరులో ఎన్. జి. ఓ.ల సమ్మె అనంతరం రాత్రి జరిగిన పెద్ద బహిరంగ సభకు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ డి. వెంకటగొండయ్య అధ్యక్షత వహిస్తూ "మాకు రాజకీయాలతో సంబంధం లేదు. అవసరమైతే నిరవధిక సమ్మెనైనా ప్రారంభిస్తామని తెలిపారు

అన్ని తరగతుల రాష్ట్ర ఉద్యోగులు ప్రదర్శించిన సంఘీభావాన్ని ప్రశంసించి సమ్మెను విజయవంతం చేసినందుకు అభినందించారు.

తొలుత జిల్లా అగ్రనైజింగ్ సెక్రటరీ శ్రీ కె. సంజీవరావు స్వాగతం చెప్పారు.

జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ కె. రాముడు మాట్లాడుతూ ఇటీవ క్రమశిక్షణ, ఐకమత్యం మనం ఎప్పుడూ ప్రదర్శిస్తే ప్రభుత్వం మన సమస్యలను తప్పక పరిష్కరించడానికి పూనుకొంటుంది. అని పేర్కొన్నారు.

జిల్లా ఎన్. జి. ఓ. వోల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి ప్రసంగిస్తూ ప్రభుత్వపు హెచ్చరికలకు భయపడే రోజులు పోయాయని ఉద్యమం తీవ్రరూపం తాల్చకముందే మన సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తామని" చెప్పారు.

శాసనమండలి సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ ఎన్.జి.ఓ.ల కోర్కెలు సరియైనవని, సమంజసమైనవని, ఈ విషయాన్ని అసెంబ్లీలో మేము ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రి వీలుంటే చూస్తాను, చేస్తాను అని అంటారు. ఇటువంటి సమ్మెలవల్ల, ఆందోళనలవల్ల తప్ప ముఖ్యమంత్రికి వీలుదొరకదు. శాసనసభలో ఉపాధ్యాయుల ప్రతినిధులున్నట్లు ఎన్. జి. ఓ.ల ప్రతినిధులు కూడ వుండాలని, కనీసం నామినేటెడ్ సభ్యులలోనైనా ప్రాతినిధ్యం కల్పించాలి. అని అన్నారు.

రాష్ట్ర మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ జోషి కార్యదర్శి శ్రీ కనకప్రసాదరావు, జీవ్ర ప్రదియవర్గ అసోసియేషన్ తరపున శ్రీ కె. కోటిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

సమ్మె జయప్రదం అయినట్లు జిల్లాలోని అన్ని కేంద్రాలనుండి ఇక్కడికు వర్తమానం వచ్చింది.

సమ్మెచేసిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తిరిగి ఉత్తరువులు వచ్చేవరకు ఎటువంటి చర్యలు తీసికోరాదని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

కృతజ్ఞతలు

నెల్లూరు, మార్చి 11—పట్టణంలోని ప్రభుత్వోద్యోగుల బహిరంగసభ నిన్న సాయంత్రం ఇక్కడి టౌన్‌హాలు వద్ద జరిగింది. సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ పి. నాగభూషణం అధ్యక్షత వహించారు.

జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. శేషాద్రి ప్రసంగిస్తూ. ఉద్యోగులు ఒకరోజు తాత్కాలిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు కార్యాలయాలకు హాజరైన పి. డబ్లు. డి. ఉద్యోగులు కూడా 11 గంటలకు వెలుపలకు వచ్చివేసి సమ్మెలో పాల్గొన్నారని, అధికారుల పిలుపును కూడా లక్ష్యపెట్టలేదని తెలియజేశారు.

ఉద్యోగుల సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారావు, కార్యదర్శి శ్రీ రామానుజాచారి, వైద్య ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ మస్తానయ్య ప్రభృతులు ప్రసంగించారు.

నెల్లూరు పట్టణంలో 95 శాతం ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

రాజమండ్రిలో

రాజమండ్రి, మార్చి 12—రాష్ట్ర ఎన్. జి. ఓ. అసోసియేషన్ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన ఆదేశం మేరకు స్థానికంగా వుండే 12 వందల మంది ఎన్. జి ఓ.లు, కంటింజెన్సు, త్రయవర్సు, నాల్గవ తరగతి ఉద్యోగులు సమ్మెచేశారు. రెవిన్యూ సివిల్ కోర్టులు, ట్రెజరీ, కమర్షియల్‌టాక్సెస్, రోడ్సు అండ్ బిల్డింగ్సు మొదలగు రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులలో చాల భాగం సమ్మెలో పాల్గొన్నారని, 95 శాతం వరకు ఎవరూ పనిలోకి వెళ్ళలేదని స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. రామలింగేశ్వరరావు తెలియచేశారు.

కర్నూలులో

కర్నూలు, మార్చి 12—రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం పిలుపు మేరకు కర్నూలులోని ఎన్. జి. ఓ.లు నిన్న ఒకరోజు తాత్కాలిక సమ్మె చేశారు.

కోర్టులు, ప్రభుత్వ ప్రెస్‌తో సహా ప్రభుత్వ కార్యాలయాలన్నీ నిర్మానుష్యమైనాయి.

నాగార్జున సాగర్‌లో

నాగార్జునసాగర్, మార్చి 12 — నాగార్జున సాగర్ ఆనకట్ట కాల్వల సంస్థలో పని చేస్తున్న ఎన్. జి. ఓ. లు, నాల్గవ తరగతి ఉద్యోగులు నిన్న జరిగిన సమ్మెలో పాల్గొని జయప్రదం చేశారని ప్రదేశ్ ఎన్. జి.ఓ.ల సంఘం సాగర్ ప్రాజెక్టు శాఖ అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి తెలియజేశారు.

కార్యాలయాలలో తెలంగాణా ఉద్యోగులు తప్ప ఆంధ్ర ఉద్యోగులెవ్వరూ కనబడలేదు.



గుంటూరులోని నాగార్జునసాగర్ కెనాల్ సబ్ డివిజన్ కార్యాలయంలో సమ్మెచేసిన ఎన్. జి. ఓ.లు

చెనుమూక హరిజనులకు వంతెన

నిర్మాణానికి మంగళగిరి సమితిలో మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, మార్చి 12 — గుంటూరు జిల్లా మంగళగిరి సమితిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్థాయీ సంఘాలు రు 18,886లను మంజూరు చేశాయి.

పిల్లలకు మధ్యాహ్నం ఉచితంగా భోజనం పెట్టడానికి రు 1,250లను మంజూరు చేశాయి.

సమితి స్థాయీ సంఘాల సమావేశానికి ప్రెసిడెంట్ శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామరెడ్డి అధ్యక్షత వహించారు. బి. డి. కె. శ్రీ బి. జె. శాస్త్రి వివిధాంశాలను సమీక్షించారు.

పెనుమూక హరిజన హాస్టలుకు రు 1849 లకు మంజూరు చేశారు.

పెనుమూరి ముదుగు కాల్వకు వంతెన నిర్మాణానికై రు 9,600 మంజూరు చేశారు.

కొలనుకొండ, శేకూరు, నిడపర్రు, చినకాకాని, నంబూరులో వ్యవసాయాభివృద్ధికి ఏరు బావులకు రు. 5,250 లను మంజూరు చేశారు.

ఇకమీదట ప్రతి వధకానికి వివరాలను సభ్యులకు అందచేయవలెనని శ్రీ కొండా సుబ్బారెడ్డి కోరారు.

తిరువూరులో శ్రీ పేట బాపయ్య చిత్రం ఆవిష్కరణ

తిరువూరు, మార్చి 12—ఇటీవల రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన ఇక్కడి శ్రీ విజయలక్ష్మి పండిట్ హరిజన బాలికా వసతి గృహంలో శ్రీ పేట బాపయ్య చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఆవిష్కరించారు.

సభాధ్యక్షునికి, శ్రీ వెంకటరత్నంగారికి స్వాగతపత్రాలను శ్రీ నక్కా చినవెంకయ్య, శ్రీ మారేపల్లి సుబ్బారావు సమర్పించారు.

మంత్రు లిరువురు శ్రీ బాపయ్య నిస్వార్థ ప్రజాసేవ గురించి వివరంగా ఉపన్యసించారు.

కార్యక్రమాన్ని నిర్వహించిన మేనేజరు శ్రీమతి నక్కా సోమాలమ్మకు మంత్రులు తమ అభినందనలు అంద చేశారు.

తెనాలిలో 'దివ్యజ్యోతి' పక్షపత్రిక ఆవిష్కరణ

తెనాలి, మార్చి 12 — శ్రీ చొప్పర సాదు సంపాదకత్వాన నిర్వహిస్తున్న "దివ్యజ్యోతి" పక్ష పత్రికను ఇటీవల ఇక్కడి జిల్లా కోవరేటివ్ బ్యాంకు హాలులో కవిరాజు ఎ. జి. కాన్ కేంద్రం ప్రధాన కార్యదర్శి శ్రీ గురిజాల సీతారామయ్య ఆవిష్కరించారు.

శ్రీ అళ్ళ చలమదాసు అధ్యక్షతన జరిగిన సభను శ్రీ నన్నపనేని వెంకటరావు ప్రారంభించారు. సభలో పెక్కుమంది స్థానిక ప్రముఖులు ప్రసంగిస్తూ కొత్త పత్రికకు తమ శుభాకాంక్షలను తెలిపారు.

తెనాలి కళాశాల వార్షికోత్సవం

తెనాలి, మార్చి 12 — ఇక్కడి వి. ఎస్. ఎస్. ఆర్. కాలేజి వార్షికోత్సవం మొన్న జరిగినది.

సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం, వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు.

సభలో నన్నపనేని వెంకట్రామయ్య, పెరివోలు సీతారామయ్య ప్రసంగించారు.

డాక్టరు వెంకటి సూర్యనారాయణ ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను పంచిపెట్టారు.

నాటకాల ప్రదర్శనం జరిగినది.

వివాహ మహోత్సవం

బూరుమిల్లి, మార్చి 12— తెనాలి ఆచారా బూరుమిల్లికి చెందిన రైతువిముఖులు శ్రీ కన్నెగంటి వెంకట సుబ్బయ్య తృతీయ పుత్రిక సౌభాగ్యవతి ధనలక్ష్మికి, బూచిపూడికి చెందిన ప్రముఖులు శ్రీ ఈతి పున్నయ్య జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి ఈశ్వర ప్రసాదరావుకు కన్యాదాన స్వగృహంలో వివాహమహోత్సవం 11వ తేదీ ఉదయం వైభవోపేతంగా జరిగినది. శాసన సభ్యులు శ్రీ యర్లగడ్డ వెంకట్రావు, తదితర పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు. మరి పెక్కుమంది ప్రముఖులు తమ శుభాకాంక్షలను అందచేశారు.

నరసాపురం మునిసిపాలిటీకి విడుదలచేసిన నిధి

ఇంకా బట్వాడా కాని వైనం: టీచర్ల దీక్ష కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, మార్చి 12 స్థానిక మునిసిపల్ ప్రాథమిక ఉపాధ్యాయులు గత 19 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు మునిసిపల్ ఆఫీసువద్ద కొనసాగిస్తున్నారు.

ఉపాధ్యాయులకు చల్లించవలసిన బకాయి జీతాలు ఆరు నెలలకు ఇంతవరకు మూడు నెలలకు చెల్లించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వం విడుదల చేసామన్న విద్యా గ్రాంటు 162 వేలు ఇంతవరకు పురపాలక సంఘానికి అందలేదని తెలుస్తున్నది.

ఉపాధ్యాయులు తమ మిగిలిన మూడు నెలల బకాయి జీతాల కొరకు, భవిష్యత్తులో తమకు సక్రమంగా జీతాలు బట్వాడాకు శాశ్వత పరిష్కారంకొరకు ఇంకా ఈ రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నట్టు తెలుస్తున్నది.

రొంపిచర్ల ఫిర్కాలో బంజర్ల పంపకం

1,819 మందికి తాత్కాలిక పట్టాల ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, మార్చి 12— ఇటీవల గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం నరసరావుపేట తాలూకా రొంపిచర్ల ఫిర్కా బంజరు సాగుదార్లకు పట్టాలను బహూకరించే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. డి. ఓ. శ్రీ ఎస్. నాగభూషణరావు ప్రసంగిస్తూ. నరసరావుపేట తాలూకాలో వంద వేల ఎకరాల బంజరు వున్నదని, ఇప్పటికి అరు వేల ఎకరాలు పంపకం జరిగినదని. ప్రస్తుతం తాత్కాలిక పట్టాలు ఇస్తున్నామని, త్వరలోనే సర్వే జరిపి శాశ్వత పట్టాలను ఇస్తామని భూముల సాగుకు భూమి తనఖా బ్యాంకుల ద్వారా సహకార సంఘాల ద్వారా ఋణాలను ఇప్పించగలమని అన్నారు.

సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

నరసరావుపేట సమితి అధ్యక్షులు శ్రీ దొండేటి కృష్ణారెడ్డి స్వాగతం పలికారు.

తహశీల్దారు శ్రీ వి. ఎస్. శంకరనారాయణ, డిప్యూటీ తహశీల్దారు శ్రీ సీతారామయ్య పదికొండు గ్రామాలకు చెందిన 1,819 మందికి 1,676 ఎకరాలకు పట్టాలను బహూకరించారు.

రాజమండ్రిలో శ్రీ నేదునూరి గంగాధరం మృతి

'జానపద వాఙ్మయోద్ధారకులు'

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 12— సుప్రసిద్ధ జానపద కవి, "జానపద వాఙ్మయోద్ధారక" శ్రీ నేదునూరి గంగాధరం నిన్న ఉదయం అయిదు గంటలకు ఇక్కడ మృతిచెందాడు.

వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. వీరి వయస్సు 66 సంవత్సరాలు.

వీరు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు టీచరుగా 11 ఏండ్లక్రితం రిటైరయారు.

40 ఏండ్లుగా జానపద సాహిత్యంలో అపారమైన కృషిచేసి ప్రసిద్ధిచెందాడు.

మద్రాసు, హైదరాబాద్, గుడివాడ, విజయవాడ, రాజమండ్రి పటణాలలో వీరి సేవలను ప్రశంసిస్తూ గతంలో అనేక విధాల పలువురు సన్మానించారు.

"జానపద వాఙ్మయ వ్యాసావళి", "వ్యవసాయ సామెతలు' "బిన్నేరు", "నెల మేరు" వీరు రచించినవాటిలో ప్రసిద్ధిచెందినవి.

వీరి సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ లోగడ బహుమతి నిచ్చింది.

ఇంకా సుమారు వంద వేల పేజీల వీరి రచనలు అముద్రితంగా వున్నాయి.

సుమారు అయిదు వేల పేజీల వీరి రచనలు ప్రముఖ పత్రికలలో ప్రచురితమయ్యాయి.

వీరి మరణం జానపద వాఙ్మయానికి తీరని లోటుగా భావిస్తున్నారు.

పలువురు పురప్రముఖులు, రచయితలు, మిత్రులు వీరి కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియచేశారు.

ఆకాశవాణి

శనివారం, మార్చి 14

విజయవాడ
(357 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తి రంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పొలంపనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 సత్యనారాయణ, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 హైదరాబాద్ వారె, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 పసిడిపంటలు, 1-50 తెలుగులోవార్తలు, 2-00 ప్రసార సమాప్తి, సా॥5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 లలితసంగీతం, 6-25 వ్యవసాయదారులకు, 6-30 కల్పలత, 7-00 తెలుగులోవార్తలు, 7-15 వంటసీమలు, 7-45 నాటిక, 8-15 న్యూస్‌రీల్, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 సమస్యాపూరణం, 11-05 జనగణ, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ
405-4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తి రంజని, 7-00 తెలుగులో వార్తలు. 7-15 చిత్రసీమ, 7-45 సంకీర్తనం, 8-15 ఆంగ్లంలోవార్తలు, 8-30 విజయవాడవలె, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 తరుణీమండలి, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మీరుకోరినపాటలు, 2-30 బాలానందం 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంవార్తలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గ్రామసీమలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సమీక్ష, 7-30 చిత్రసీమ, 7-40 పిచ్చిలింగన్న నాటిక 8-30 గానమధు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-30 అఖిలభారతం, 11-00 ఆంగ్లంలో వార్తలు, 11-05 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి
288 మీ (1060 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సుగుణసంగీత్, 7-00 భక్తిగీత్, మ॥ 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 నిలయవిద్వాంసుడు 8-45 హిందీలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ
416-7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం, 7-15 తమిళంలోవార్తలు 8-00 దండిపాణి, 9-45 సుబ్రహ్మణ్యన్ 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-00 సీతానాగలక్ష్మి. 12-30 క్లారినెట్, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి. సా॥5-30 సంగీతవారం 6-00 విరామసంగీతం. 6-15 కార్యక్రమ వివరణ, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయదారులకు, 8-00 నాటిక 9-00 ఆంగ్లంలో వార్తలు, 11-00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-బి
211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 8-15 ఆంగ్లంలోవార్తలు. మ॥ 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-30 రసమయి. 7-00 తెలుగులోవార్తలు, 7-30 చిత్రగానం, 9-00 ఆంగ్లములో వార్తలు, 9-15 స్పాట్‌లిట్, 11-00 ఆంగ్లంలో వార్తలు, 11-05 జనగణమన ప్రసార సమాప్తి.

తెగుళ్ళ నివారణకై వెంటవెంటనే చర్యలు

తెనాలి, రేపల్లె తాలూకాల పర్యటనలో ఉద్యోగులకు మంత్రి కాకాని ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, మార్చి 12 —

వరికి తెగులుసోకిన ప్రాంతాలలో రైతులతో సహకరించి వెంటవెంటనే తగు నివారణచర్యలు గైకొనవలసినదిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తెనాలి, రేపల్లె తాలూకాల పర్యటనలో అధికారులకు లక్కడికక్కడే ఆదేశించారు.

శ్రీ కాకాని వెంకటరత్నం గుంటూరు జిల్లా తెనాలి, రేపల్లె తాలూకాలలో పర్యటించి హిప్పా, తెల్లకంకి తెగుళ్ళు తగిలిన దాళ్వా పైర్లను పరిశీలించారు.

ఈ ప్రాంతంలో దాదాపు 120 వేల ఎకరాల వైడుకు తెగుళ్ళు సోకాయి.

రాష్ట్ర మంత్రి శ్రీ కాకాని పెదరాపూరు రాగానే పంచాయతీ సర్పంచ్ శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు, రైతులు తెగుళ్ళను గురించి మంత్రికి వివరించారు.

సగం పంట తెగుళ్ళకు లోనయినదని. క్రిమి సంహారక మందులను వెంటనే సరఫరా చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

అధికారులు కూడా ఉన్న ఈ సమావేశంలో శ్రీ వెంకటరత్నం ప్రసంగిస్తూ, క్రిమి సంహారక మందుల ధరలో కేంద్రప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం, రైతులు 25 శాతం భరించవలసి ఉండుందని దీనినిబట్టి ఎకరాకు దాదాపు రెండు రూపాయల కన్న ఎక్కువ కాదని, కావలసిన మందులనే అధికారులు సప్లయి చేయగలరని, మందులు చల్లుకోవడానికి స్ప్రేయర్లను రైతులకు లోగడ ఇచ్చినట్టు అద్దెకు కాకుండా ఉచితంగా ఇవ్వవలెనని, అయితే అందరికి సక్రమంగా అందేటట్టు చూడవలెనని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.

రేపల్లెకు రాష్ట్ర మంత్రి వచ్చినపుడు రేపల్లె, పల్లపట్ల సమితి అధ్యక్షులు శ్రీ డి. బుచ్చి రావు, శ్రీ టి. రాధాకృష్ణమూర్తి విజ్ఞప్తి పత్రాలను సమర్పిస్తూ, తెగుళ్ళు తగిలిన భూములపైన విమానాల ద్వారా మందులు చల్లించవలెనని విజ్ఞప్తి చేశారు.

మంత్రి ప్రసంగిస్తూ, ఓమానం అడ్డను రైతుల

సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ కార్మికులకు వెన్న

ఎం.పి. శ్రీ జి. వెంకటస్వామిచే ప్రభుత్వ చర్య ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12— కార్మికుల సమ్మెను సోమవారంనుంచి నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ కార్మికుల సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన జి. వెంకటస్వామి నిన్నొక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

సమ్మెలో పాల్గొనకుండా కార్మికులపై ఒత్తిడి తీసుకువస్తూ ఫ్యాక్టరీ యజమానులకు పత్తాసుగా నిలబడేకంటే, కార్మికుల కోర్కెలను యజమానులు అంగీకరించేటట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిందని ఆయన అన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించడం ద్వారా ప్రభుత్వం కార్మికులను అణచలేదని ఆయన స్పష్టంచేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం తన పొరపాటును గుర్తించి, కార్మికుల కోర్కెలను యజమానులు అంగీకరించేటట్టు చూడాలని శ్రీ వెంకటస్వామి కోరారు.

కార్మికులందరు ఐక్యంగా నిలబడాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

మిశ్రాతో కామరాజ్ రహస్య సమావేశం

కార్యకర్తలను గందరగోళపరచడానికి యత్నిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 12— ప్రతిపక్షం కాంగ్రెసు నాయకులు శ్రీ కె. కామరాజ్, అధికార పక్షం కాంగ్రెసు నాయకులు శ్రీ డి. పి. మిశ్రా నిన్న రహస్యంగా గంటసేపు సంప్రతింపులు జరిపారు.

శ్రీ డి. పి. మిశ్రా నివాస భవనంలో ఈ సమావేశం జరిగింది.

శ్రీ మిశ్రాకు సన్నిహితంగావుండే పార్లమెంటు సభ్యుడు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ శ్రీ మిశ్రాను కలుసుకొనాలని అభిలషిస్తున్నట్టు ఆ పార్లమెంటు సభ్యుడు శ్రీ మిశ్రాకు తెలియజేశారని, ఇతరులు ఎవరూ లేకుండా రహస్యంగా సమావేశం జరగాలని శ్రీ కామరాజ్ కోరారని తెలుస్తున్నది.

ఉభయుల సంప్రతింపులను గురించికూడా ఎట్టి సమాచారం వెల్లడించలేదు.

శ్రీ కామరాజ్ శ్రీ మిశ్రా నివాస భవనం నుంచి వెళ్ళిపోయిన వెంటనే, పత్రికలవారు శ్రీ మిశ్రాను శ్రీ కామరాజ్‌తో జరిగిన సంప్రతింపులను గురించి ప్రశ్నించగా, అట్టి సమావేశం జరగలేదని శ్రీ మిశ్రా అన్నారు.

పత్రికలవారికి ఈ విషయం తెలిసినట్టు శ్రీ మిశ్రా శ్రీ కామరాజ్‌కు తెలియజేశారు. తమ సమావేశం గురించి ఎట్టి సమాచారం వెల్లడించరాదని శ్రీ కామరాజ్ తిరిగి శ్రీ మిశ్రాను కోరారని అంటున్నారు.

పత్రికలవారు శ్రీ కామరాజ్‌ను కలుసుకొనగా, శ్రీ కామరాజ్ వారిని శ్రీ మిశ్రాను చూడవలసిందిగా కోరారు.

అట్టి సమావేశం జరగలేదని శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీ కామరాజ్ మౌనం

ఈ సమావేశం గురించి ప్రతిపక్షకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. వెంకటసుబ్బయ్య నిన్న పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ప్రస్తావించారని, పత్రికలలో వార్తలు విషయం పార్లమెంటరీబోర్డుదృష్టికి తీసుకొచ్చామని తెలుస్తున్నది.

అయితే శ్రీ కామరాజ్ ఏమీ చెప్పలేదని అంటున్నారు.

శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

పత్రికలలో ఈ సమాచారం గురించి వచ్చిన వార్తలపై ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానిస్తూ, "మా కార్యకర్తలను, వారి కార్యకర్తలను గందరగోళపరచడానికి", ఉభయ పార్టీలకు సమస్యలను సృష్టించడానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆరోపించారు.

ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ ఎం. పి. దావా

ప్రధానిప్రభృతుల అభ్యంతరాలు

న్యూఢిల్లీ, మార్చి 12— పార్లమెంట్ సభ్యుడు శ్రీ దిగ్విజయ నారాయణ్‌సింగ్ కాంగ్రెసు వ్యవహారాలపై తెచ్చిన దావాలో నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, రైల్వేల మంత్రి శ్రీ జి. ఎల్. నందా, పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ మరి పదునెనిమిది మంది సభ్యులు తమ అభ్యంతరాలను ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు.

ప్రధాని ప్రభృతులపై లోగడ తెచ్చిన దావాను ఉపసంహరించుకొని, కొత్త దరఖాస్తును పెట్టుకొనడానికి అనుమతి నివ్వాలని శ్రీ సింగ్ కోర్టును కోరారు.

శ్రీ సింగ్ తన దావాలో కాంగ్రెసు పేరును, దాని జెండాను, చిహ్నాన్ని ఉపయోగించడం నుంచి ప్రతివాదులను నిరోధించాలని అభ్యర్థించాడు.

తర్వాత శ్రీ సింగ్ తన దావాను ఉపసంహరించుకొని, కొత్త దరఖాస్తును అందజేయడానికి అనుమతి నివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

ప్రతివాదులు తమ అభ్యంతరాలను తెలియజేస్తూ, దావా కారణాలు చాలా అల్పమైనవని, దావాను కొట్టివేసి కొత్త దరఖాస్తు పెట్టుకొనడానికి వాదికి అనుమతి నివ్వరాదని కోరారు.

తమిళనాడు నుంచి రాజ్యసభకు అధికార కాంగ్రెసు అభ్యర్థి

13 వ తేదీన పార్లమెంటరీ బోర్డు నిర్ణయం చేయగలదట

మద్రాసు, మార్చి 12— అధికార కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్నఇక్కడ విలేకరులతోమాట్లాడుతూ, తమ పార్టీ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు మార్చి 13 వ తేదీన ఢిల్లీలో సమావేశమైనప్పుడు తమిళనాడు నుంచి రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థిని నిలబెట్టే విషయమై నిర్ణయాన్ని తీసుకొనగలదని చెప్పారు.

తమిళనాడు నుంచి రాజ్యసభ ఎన్నికలకు తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టబోదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించినట్టుగా నేటి ఉదయం కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను తన దృష్టికి తీసికొని రాగా శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ప్రకటన చేశాడు.

తమ తరఫున ఎవరు పోటీ చేసినప్పటికీ రాజ్యసభ ఎన్నికలలో తమకు ఒక సీటు రాగలదని భావిస్తున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

శ్రీ డి. సంజీవయ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12.. కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య మార్చి 14 వ తేదీన ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చి, తిరిగి మార్చి 16 వ తేదీన ఢిల్లీ వెడతారు.



మొన్న బందరులో కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ఆధ్వర్యాన "కళాప్రపూర్ణ" శ్రీ తుమ్మల సీతారామమూర్తిని చెయిర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు సన్మానించినప్పటి దృశ్యం

క్రీడాభిరామం

కె. ఎఫ్. ఎ. ఫుట్‌బాల్

ఆంధ్రప్రదేశ్ జట్టు సెమీఫైనల్స్‌కు చేరిక

రాజస్థాన్ జట్టుపై రెండు గోల్సుతో విజయం

కాలికట్, మార్చి 12

ఇక్కడ జరుగుతున్న కె. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ పోటీలలో నిన్న ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ జట్టు రాజస్థాన్ సాయుధ పోలీసులపై రెండు గోల్సుచేసి గెలుపొందింది. రాజస్థాన్ జట్టు ఒక్క గోలు కూడా చేయలేదు. ఆంధ్ర జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లోకి వచ్చింది.

ఆట ద్వితీయార్థంలో రైట్ ఇన్‌సైడ్ అక్బర్, ఆసకీరామ్ రెండు గోల్స్ చేశారు.

క్వార్టర్స్ ఫైనల్స్‌లోకి రాబోయేముందు మహక్‌లాల్ జట్టును సునాయాసంగా ఓడించిన రాజస్థాన్ జటు ఆంధ్ర జట్టు ధాటికి తట్టుకోలేకపోయింది.

ఆంధ్ర జట్టు నైపుణ్యం వేగం తీవ్రతతో, ఉధృతంగా ఆటను కొనసాగించింది. వీరి ఆటలో ప్రతి స్థాయిలోను రక్షణ శ్రేణి పటిష్టంగా వుంది.

రేపు జలంధర్ లీడర్స్ క్లబ్‌తో సెమీ ఫైనల్స్ మొదటి లీగ్ ఆంధ్ర జట్టు ఆడుతుంది.

ఐ. ఆర్. ఇ. ట్రోఫీ బ్యాడ్మింటన్ పోటీలు

రేర్ ఎర్త్స్‌పై ఆంధ్ర గెలుపు

కొచ్చిన్, మార్చి 12— ఇక్కడకు సమీపంలోని ఉద్యోగ మండల్‌లో జరుగుతున్న ఐ. ఆర్. ఇ. ట్రోఫీ బ్యాడ్మింటన్ లీగ్ పోటీలలో ఆంధ్ర జట్టు ఇండియన్ రేర్ ఎర్త్స్ జట్టును 29-28, 29-21 స్కోరుతో ఓడించింది.

ఇంతవరకు ఆడిన అన్ని ఆటలలోను గెలుపొంది మొత్తం 10 పాయింట్లు సంపాదించింది.

ఈ ఆటలో ఆంధ్ర జట్టుకు చెందిన భావనారాయణ అత్యద్భుతంగా ఆడాడు.

గుంటూరులో స్కూల్స్ క్రికెట్ పోటీలు సమాప్తం

గుంటూరు, మార్చి 12— గుంటూరు రిక్రియేషన్ క్లబ్ ఓపెన్ స్కూల్స్ క్రికెట్ టోర్నమెంట్స్ ఇటీవల ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో పరిసమాప్తమైనాయి. సభకు గుంటూరు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు.

విజేతలకు జిల్లా కలెక్టర్ శ్రీ సాల్మన్ బహుమతి ప్రదానం గావించారు.

కొలువు సభికులను క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ ఎ. ఎస్. వెంకటేశ్వరరావు ఆహ్వానించారు.

ఈ క్లబ్ చేస్తున్న సాంఘిక సేవలను శ్రీ హనుమంతరావునాయుడు ప్రశంసించారు.

క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. రామిరెడ్డి వందన సమర్పణ గావించారు.

సభలు- సమావేశాలు

నున్న, మార్చి 12—గన్నవరం బ్లాకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.వి.ఆర్. జి. నరసింహారావు అధ్యక్షతన మార్చి 13వ తేదీన నున్న గ్రామంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది. ఆ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్య ప్రారంభిస్తారు.

శ్రీయుతులు టి.వి.ఎస్. చలపతిరావు, శ్రీ వల్లూరి కేశవరావు, శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు, శ్రీ పుట్టగుంట శివరామకృష్ణయ్య సభలో ప్రసంగిస్తారని జిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ భీమవరపు వెంకటరామిరెడ్డి ప్రకటిస్తున్నారు.

ఒరిస్సాలో ఉక్కు ఫ్యాక్టరీ అవకాశం

మరికొన్ని చోట్లకూడా వున్నట్టు లోకసభలో మంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12—ఒరిస్సాలోను, దేశంలో మరికొన్ని చోట్ల ఉక్కు ఫ్యాక్టరీలు నెలకొల్పే అవకాశం వున్నదని కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ మొన్న లోకసభలో ప్రకటించారు.

శ్రీ పాణిగ్రహి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయంచెప్పారు. ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, ఆ యా ప్రాంతాలు యిందుకు తగునా, అందుకుతగు వనర్లు వున్నాయా, ఉక్కుకు గిరాకీ ఎంతవున్నది అన్న సమస్యలను పరిశీలించిన అనంతరం నిర్ణయాలు తీసుకొంటామని చెప్పారు.

లఘు పరిశ్రమలకు 169 కోట్లు బ్యాంకు బుణాలు

1969 డిసెంబర్ మాసాంతానికి జాతీయమైన బ్యాంకులు లఘుపరిశ్రమలకు రు. 169 కోట్లు అప్పుగా యిచ్చాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ నేథీ మొన్న రాజ్యసభలో తెలిపారు.

ఆదాయాలపై పరిమితి

1970-71 కేంద్ర బడ్జెట్‌లో సూచించిన ప్రత్యక్ష పన్నులు, ఆదాయాలపైన, సంపదపైన పరిమితులు విధిస్తాయని, ఆ విధంగా పట్టణ ఆస్తుల అదనపు సంపాదనను నిరుత్సాహపరుస్తాయని మంత్రి శ్రీ నేథీ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉక్కు-రేకుల బ్లాక్ మార్కెట్

ఒక బొంబాయి సంస్థకు నూనె పీపాల తయారీకి అవసరమైన ఉక్కు-రేకులు బ్లాక్ మార్కెటులో దొంగతనంగా అమ్మడం జరుగుతోందని, దానిపై కేంద్ర గూఢచారి శాఖ విచారణ జరపాలని మొన్న లోకసభలో అనేక మంది సభ్యులు కోరారు.

ఈ కుంభకోణంలో పాత్రవున్న వ్యక్తులలో ఒకరు ఇప్పుడు ఒక రాష్ట్ర గవర్నర్‌గా వున్నారని పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ లక్కప్ప చెప్పారు.

తమిళనాడులో భూకమత పరిమితి

బినామీలు చెల్లనేరవని ప్రకటన

మదరాసు, మార్చి 12— ప్రస్తుతం తమిళనాడులో వున్న భూకమతాల గరిష్ఠ పరిమితిని 30 ఎకరాల నుంచి 15 స్టాండర్డు ఎకరాలకు తగ్గించిన దృష్ట్యా, ఫిబ్రవరి 26 వ తేదీ తదుపరి సీలింగ్ చట్టంనుంచి తప్పించుకొనే దృష్టితో భూములకు సంబంధించిసాగే బినామీ లావాదేవాలన్నీ చెల్లనేరవని అధికారవర్గాలు ప్రకటించాయి.

అవసరమైతే ఫిబ్రవరి 26 వ తేదీకి ముందుగానే చట్టాన్ని అమలులోకి తెచ్చే అధికారం రాష్ట్ర శాసనసభకు వుందని వీటు చెప్పారు.

ఒరిస్సా రాజకీయ పరిణామాలు

డాక్టర్ మెహతాబ్ వ్యాఖ్య

భువనేశ్వర్, మార్చి 12— జన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ మొన్న భువనేశ్వర్ సందర్శించినప్పుడు ఆయనతో తాను ఒరిస్సా రాజకీయ పరిణామాల గురించి చర్చించినట్టు వెలువడిన వార్త నిజం కాదన్నారు.

పాత పద్ధతులలో అపవిత్ర మార్గాల ద్వారా కొత్త కాంగ్రెసు వర్గాని నిర్మించడం సాధ్యం కాదని డాక్టర్ మెహతాబ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజస్థాన్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థులు

జైపూరు, మార్చి 12— రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎన్నికలకు పోటీ అభ్యర్థిగా స్వర్గీయ శ్రీ మాణిక్యలాల్‌వర్మ సతీమణి శ్రీమతి నారాయణ్ దేవిని నిర్ణయించాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో రాజస్థాన్ అధికార ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటి సిఫారసు చేసింది.

రాజ్యసభలో రెండవ స్థానానికి 29 మంది అభ్యర్థుల జాబితాను కమిటీ సూచించింది.

యు. పి. విధాన సభలో కరపత్రాలు

దర్యాప్తుకు స్పీకర్ హామీ

లక్నో, మార్చి 12— విధానసభలో కరపత్రాలు పంచిపెట్టబడినట్టు ఆరోపిస్తూ వచ్చిన హక్కుల తీర్మానం నోటీసుపై నిర్ణయం గైకొనటానికి ముందు దర్యాప్తు జరిపించగలమని ఉత్తరప్రదేశ్ స్పీకర్ శ్రీ ఎ. జి. ఖేర్ నిన్న ప్రకటించారు.

"నా అనుమతిలేనిదే ఎవరూ సభలో కరపత్రాలు పంచిపెట్టకూడదు" అని ఆయన అన్నాడు.

ఆ కరపత్రాలను ఎవరు ఎప్పుడు పంచిపెట్టారో తెలుసుకోవాలని సభకు వున్నట్టు స్పీకర్ చెప్పారు.

ఉమద్‌నగర్ వద్ద విద్యార్థులచే రైలు అటకాయింపు

హైదరాబాద్, మార్చి 12— దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లోని ఉమద్‌నగర్ స్టేషన్ వద్ద కర్నూలు ట్రేన్—సికింద్రాబాద్ ప్యాసింజర్‌ను నిన్న సుమారు అరగంటసేపు వందమంది విద్యార్థులు అటకాయించినట్టు తెలుస్తుంది. నష్టమేమి జరుగలేదు.

సముద్రపు కోత సమస్యను మానవతా దృష్టితో పరిశీలించి రాష్ట్రాలకు ఉదారంగా సహాయం చేయాలని కేంద్రాన్ని కోరే నిమిత్తం రేవులను నిర్వహిస్తున్న వివిధ రాష్ట్రాల మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్టు బొంబాయి వార్త.

తాడేపల్లిగూడెంలో నిషేధాజ్ఞలు

సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను కొట్టినారనే ఆరోపణపై విద్యార్థుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, మార్చి 12 — పెంటపాడు, తాడేపల్లిగూడెంలలో పోలీసుశాఖవారు బహిరంగ సభలు, ఊరేగింపులు ఐదు రోజుల పాటు నిషేధించారు. సాయుధ పోలీసులు వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

ఫిబ్రవరి 20 వ తేదీన స్థానిక కాలేజీ విద్యార్థులు ప్రొబేషనరీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కొట్టి, బహిరంగంగా అతనిచేత క్షమాపణ చెప్పించారని పోలీసువారు ఆరోపిస్తున్నారు.

ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురు కాలేజీ విద్యార్థులను అరెస్టు చేశారు. పేజ స్ట్రేట్ విద్యార్థులకు బెయిల్ నిరాకరించారు నేడు జరగవలసిన ఎలక్షన్లు విద్యార్థులు గైర్ హాజరయ్యారు. విద్యార్థి సంఘం ప్రెసిడెంటు, మరొక విద్యార్థి నాయకుని ఇంకా ముగ్గురు విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకొన్నారని తెలుస్తున్నది.

కంకిపాడులో కాంగ్రెస్ సభ

విజయవాడ, మార్చి 12—కృష్ణాజిల్లా కంకిపాడులో పి. సి. సి. ప్రెసిడెంటు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన 14వ తేదీ ఉదయం 10-30 గంటలకు కాంగ్రెసు మహాసభ జరుగుతుందని జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు తెలియచేశారు.

సభలో అఖిలభారత కాంగ్రెసు నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ అశోక్ మెహతా, కార్యదర్శి శ్రీ పెంకెకంటి వెంకటసుబ్బయ్య ప్రభృతులు ప్రసంగిస్తారు.

బెంగాల్‌లో సమ్మె : రాష్ట్ర ఎ ఐ టి.యు సి. నాయకుని వివరణ

కలకత్తా, మార్చి 12—ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ రాజీనామా ఇచ్చిన వెంటనే సార్వత్రిక సమ్మె జరపాలన్న నిర్ణయం ఏమిగైకొనలేదని ఎట్రిమ బెంగాల్ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ టనెన్‌సేన్ నిన్న ప్రకటించారు.





Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor : Narla Venkateswara Rao.